# హర హర మహాదేవ శంభోశంకర



8 లో


నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం । 9 । నవంబర్ । 2024 । పేజీలు : 21

# భద్రకాళి చెరువు నీటి విడుదల

నీటి విడుదలను

అడ్డుకున్న మత్స్యకారులు

తమకు ఉపాధి చూపించిన

తరువాతనే నీటిని విడుదల

చేయాలని డిమాండ్

వరంగల్ ప్రతినిధి నవంబర్8 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ నగర ప్రజలకు మంచినీటి సౌకర్యం అందించాలనే ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం భద్రకాళీ చెరువు పూడికతీత పనుల కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేశారు.శుక్రవారం ఉదయం భద్రకాళీ చెరువు నీటి విడుదల చేయగా మత్స్యకారులు చెరువు వద్దకు చేరుకొని నీటి విడుదలను అడ్డుకోవడం తో ఒక్కసారిగా భద్రకాళీ చెరువు ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో..



# మావోయిస్టుల డంపు స్వాధీనం

మూడు తుపాకులు, 165 బుల్లెట్లు స్వాధీనం

మావోలు స్వచ్ఛందంగా లొంగిపోవాలని ఎస్పీ శబరిష్ హితవు



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 8 (మేజర్ న్యూస్): గత కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీలో మావోయిస్టు డంపు కలకలం రేపింది. ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలోని బంధాల రిజర్వు అటవీ ప్రాంతంలో ఒడ్డుగూడెం సమీపంలో గల వట్టేవాగు వద్ద 2 లో

దేశానికి చెందిన సమస్యలకు పరిష్కాలను అందించాల్సిన అవసరం ఉంది

విజ్ఞానాన్ని నెట్ వర్క్‌ను పరస్పరం మార్పిడి చేసుకోవడానికే

ప్రతి విద్యార్థి ఒక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్‌గా తీసుకొని ఈవెంట్‌లలో పాల్గొనాలి

సిఎస్ఐఆర్ ఐఐసిటి విశిష్ట శాస్త్రవేత్త డాక్టర్ ఎన్వి చౌదరి

నిట్ వరంగల్ లో ఘనంగా ప్రారంభమైన టెక్నోజియన్-24 వేడుకలు

సాంకేతిక కార్యక్రమాలకు గొప్ప వేదిక

# టెక్నోజియాన్ -24





## మావోయిస్టుల డంపు స్వాధీనం...

మొదటి పేజీ తరువాయి..
సిపిఐ మావోయిస్టు ఆయుధాల డంపు ఉందనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. జిల్లా పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ బృందాలుగా ఏర్పడి అనుమానాస్పద ప్రాంతానికి చేరుకొని నిర్వహించిన సోదాలలో మావోయిస్టు డంపు గుర్తించి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో 3 తుపాకులు, 165 బుల్లెట్లతో విప్లవ సాహిత్యం చేసుకున్నారు. వీటిలో రెండు ఎస్ ఎల్ ఆర్ లు, స్ప్రిన్ఫీల్ స్వాధీనం చేసుకున్నట్టు ములుగు ఎస్పి శబరిష్ తెలిపారు. కాగా మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, పసర సీఐ గద్ద రవీందర్, తాడువాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రకాళి చెరువు
# నీటి విడుదల



మొదటి పేజీ తరువాయి..
ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వరంగల్ నగర అభివృద్ధి లో భాగంగా నగర ప్రజలకు మంచి నీటి సౌకర్యం తీర్చే ఉద్దేశం తో భద్రకాళీ చెరువు ప్రక్షాళన చేపట్టి భవిష్యత్తులో నగర ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్,కొండ సురేఖ ఆదేశాల మేరకు భద్రకాళి చెరువు పూడికతీత పనులపై అధికారులను దూకుడుపెంచారు.చెరువు ఖాళీ చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు సర్వం సిద్ధం చేసుకొని హనుమకొండ కాపు వాడ మత్తడి ద్వారా ప్రతిరోజు 300 నుండి 500 క్యూసెక్కుల నీళ్లు దిగువకు పంపాలని ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్ణయించారు.కాపు వాడ మత్తడి నుంచి అలంకార్ పెద్ద మోరీ,కాకతీయ కాలనీ, పెద్దమ్మగడ్డ, మీదుగా నాగారం చెరువులోకి నీళ్లను పంపించి 15 నుండి 20 రోజుల్లో చెరువు ఖాళీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా పూడిక తీసిన అనంతరం నీళ్లు నింపడానికి కాకతీయ కాలువ ద్వార నీటి నిల్వ చేయాలని ప్రణాళిక సిద్ధం చేశారు.ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు శుక్రవారం ఉదయం నీటి విడుదల చేయగా స్థానిక మత్స్యకారులు అక్కడికి చేరుకొని చెరువు నీటి విడుదలను అడ్డుకోవడం ఒక్కసారిగా భద్రకాళీ చెరువు వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.పూడికతీత పనుల వలన మాకు ఏలాంటి అభ్యంతరం లేదని కాని 450కుటుంబాలు చెరువు పై ఉపాధి పొందుతున్నమని ఇప్పుడు పరిస్థితులు ఏలా అధికారులను నిలదీశారు.ఉపాది కోల్పోతున్న మత్స్యకారుల కుటుంబాలకు ప్రత్యన్మాయ మార్గం చూపెట్టి మా కుటుంబాలను ఆదుకొని పూడికతీత పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు,ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందిస్తూ మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మత్స్యకారుల సమస్యలు వివరిస్తామని తెలిపారు.అనంతరం నీటి విడుదల పనులను అధికారులు కొనసాగించారు.



# సాంకేతిక కార్యక్రమాలకు గొప్ప వేదిక టెక్నోజియాన్ -24

కాజీపేట, నవంబర్ 08, సూర్య న్యూస్: విజ్ఞానాన్ని , నెట్ వర్క్ను పరస్పరం మార్పిడి చేసుకో వడానికి టెక్నోజియన్ -24 సాంకేతిక కార్యక్రమాలు గొప్ప వేదిక అని సిఎస్ఐఆర్ ఐఐసిటి విశిష్ట శాస్త్రవేత్త డాక్టర్ ఎస్వి చౌదరి అన్నారు. శుక్రవారం నిట్ వరంగల్లో మూడు రోజుల జాతీయ సాంకేతిక ఉత్సవాలకు డాక్టర్ ఎస్వి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నోజియన్లో పాల్గొనే వారు వారి డొమైన్ లో మరింత బలపరుస్తాయని చెప్పారు. వారి కెరీర్ అవకాశాలను మెరుగుపరచడంలో సహాయ పడతాయని ఆయన ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి దిన్ని ఒక లెర్నింగ్ ఎక్స్ పిరియన్స్గా తీసుకొని ఈవెంట్ లలో పాల్గొనాల న్నారు. పాల్గొనే వారు దేశానికి చెందిన సమస్యలకు పరిష్కారాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రొఫెసర్ హరిప్రసాద్ రెడ్డి టెక్నికల్ సొసైటి టెక్నోజియన్ గురించి వివరించారు. విద్యార్థులు డిపార్ట్ మెంట్లు , క్లబ్ల నుండి కార్యకలాపాలను ఒక చోట చేర్చడానికి కృషి చేశారని తెలిపారు. పాల్గొనే వారికి గొప్ప అభ్యాస అనుభవాన్ని ఆయన ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యార్థుల కోసం శుక్రవారం రాత్రి నుంచి 48 గంటల హ్యకథాన్ నిర్వహిస్తున్నట్లు స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి. శ్రీనివాసాచార్య తెలిపారు.





## పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి (నవంబర్ 8) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని శ్రీనగర్ గ్రామం అనంతరం గ్రామంలో పలు శుభకార్యాలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన మేకరి సునీత మల్లికార్జున్ ల కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారి సహనను ఆశీర్వదించారు. శాలువా తో సత్కరించారు. ఆ తదుపరి శ్రీనగర్ గ్రామానికి చెందిన సింగు రామారావు కుమారుడి వివాహపు విందు కార్యక్రమానికి హాజరైనారు .నూతన వధూవరుల కు నూతన వస్త్రాల ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు వడ్లకొండ మాజీ సర్పంచ్ రాజు యాదవ్ అనంతారం గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ మాజీ ఎంపీటీసీ రమేష్ నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహణ



పర్వతగిరి (నవంబర్ 8 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం జామలపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన మరియు గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి కె రాజు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులుసద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి కె రాజువైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో 114 పశువులు రాగా 56 ఎదుకు రాని 43 దూడలకు నట్టల నివారణ మందులు 1 గెదకు కృత్రిమ గర్భధారణ 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో జేవివో అమరావతి , గోపాలమిత్ర సూపర్వైజర్ కె రఘువీర్ , గోపాలమిత్రులు బి లక్షమయ్య, డి కుమారస్వామి, పి వెంకటేశ్వర్లు, టి ఉపేందర్ , గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



గీసుగొండ నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఫైర్ లీడింగ్ ఆఫీసర్ బొడిగే మిథున్ గౌడ్ తెలిపారు.శుక్రవారం గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ రమణాకర్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫైర్ మెన్ లీడింగ్ ఆఫీసర్ మిథున్ గౌడ్ మాట్లాడుతూ,షాపింగ్ మాల్స్, నివాస గృహాలు, కళాశాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆలోచనాత్మకంగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు,కళాశాల అధ్యాపకులు శశిధర్,ప్రసాద్,వెంకట నారాయణ, శ్రీనివాస్, జ్యోతి,సురేందర్ ,రమేష్, రాజ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారానికి తరలిన ఆర్యవైశ్యులు

### చైర్మన్ ను ఘనంగా సత్కరించిన సంఘ సభ్యులు

రఘునాథపల్లి నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య:-తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత ప్రమాణ స్వీకారం, కార్యాలయ ప్రారంభానికి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కూరెల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని లకిడికపూల్ లో కార్యాలయ ప్రారంభం, ప్రమాణ స్వీకారానికి వెళ్లిన సభ్యులు చైర్మన్ కాల్వ సుజాత ను ఘనంగా సత్కరించి పూల బొకే, మేమెంటో అందజేశారు. ఈ సందర్భంగా పోకల శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద,మధ్య తరగతి, ఆర్థికంగా వెనకబాటుకు గురైన ఆర్యవైశ్య కుటుంబాలను కార్పొరేషన్ ద్వారా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శామ్ శెట్టి శంకరయ్య, జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్, జిల్లా కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి పడకంటి రవీందర్, లగిశెట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

### తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి

గణపురం నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని గణపురం తాసిల్దార్ మదురకవి సత్యనారాయణ స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామ సమీపంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ కాలనిలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన సర్వే ప్రక్రియ ముగించాలని ఇప్పటికే ఆలస్యమైందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఎన్యుమరేటర్లకు సూచించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేసుకోవాలన్నారు. ఆయన వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నెక్కొండలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నెక్కొండ నవంబర్ 8: నెక్కొండ మండలకేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . స్థానిక అంబేద్కర్ కూడలిలో రేవంత్ కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కృషి ఎనలేనిదన్నారు. కష్టేఫలి అనే నానుడికి నిదర్శనం సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సామాన్య కార్యకర్త నుండి జీవనం ప్రారంభించిన రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ జెడ్పిటిసిగా ,ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ,ఎంపీగా అనంతరం తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్ర రెండవ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రేవంత్ రెడ్డి ప్రస్థానం చాలా గొప్పదన్నారు. నేటి రాజకీయాలకు రేవంత్ రెడ్డి స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. పదేళ్ల దొరల బానిసత్వం నుండి విముక్తి కలిగించడానికి అహర్నిశలు పనిచేసి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ కొల్లి వెంకట సుబ్బారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి , కాంగ్రెస్ మీడియా సెల్ ఇంచార్జ్ రావుల తిరుపతిరెడ్డి,బొమ్మెర బోయిన రమేష్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్ ఆవుల శ్రీనివాస్ గుంటుపల్లి ప్రభాకర్ రావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఈదునూరి ప్రభాకర్ పోలిశెట్టి భాను ఎన్ ఎస్ యు ఐ శ్రీకాంత్ రామారపు రాము మోటం కిట్టు కొత్తకొండ గణేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ బోడ ప్రవీణ్ ఎండి అఫ్జల్ ముద్రబోయిన శ్రీకాంత్ మోతే విక్కీ బొడ్డుపల్లి యాదగిరి బత్తుల సుబ్బారెడ్డి బోల్ల శివకుమార్ కక్కెర్ల నాగయ్య ఎన్ ఎస్ యు ఐ శరత్ తాళ్ల పెళ్లి చెన్నకేశవులు తాళ్ల పెళ్లి భాస్కర్ దూదిమెట్ల రాజ్ కుమార్ రావుల రాజు బర్ల వీరభద్రయ్య తిరునాళ్ గుండం రాజు కందిక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలి





## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## పత్తి మిల్లులను పరిశీలిన

చిట్యాల నవంబర్ 8 మేజర్ న్యూస్::నిబంధనలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్న శ్రీ బాల ము రుగన్ కాటన్ ఇండస్ట్రీస్ శ్రీ ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వే బ్రిడ్జి పని తీరు, పత్తి లో తేమ శాతం పరీక్షలు నిర్వ హించే తీరు, పత్తి మిల్లుల పని తీరును పరిశీలించి పత్తి రైతు లతో ముఖాముఖి మాట్లా డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబం ధనల మేరకు పత్తి కొనుగోలు ప్రక్రియ జరపాలని తెలిపారు. పత్తి అమ్మకానికి వచ్చే రైతు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద మౌ లిక వసతులు కల్పిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు పత్తిని విక్రయానికి వచ్చే సందర్భంలో వ్యవసాయ లేదా రెవెన్యూ శాఖల నుంచి జారీ చేసిన ధృవీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని సూచిం చారు.రైతులకు ఏదైనా ఇ బ్బంది కలిగితే 'కాట' యాప్ లో ఛా టింగ్ ద్వారా రైతుల సమ స్యలను తెలియ చేయాలని తెలిపారు. పత్తి విక్రయించిన రైతులకు స్వల్ప వ్యవధిలోనే డబ్బును వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని



తెలిపారు.రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గు మ్మడి శ్రీదేవి, జిల్లా మార్కెటింగ్ అధికారి కన కశేఖర్, తహసి ల్దార్ హేమ, సీసీఐ అధికా రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో ధాన్యం కొనుగోళ్ల చెల్లింపులు

## స్పెషల్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



రఘునాథ్ పల్లి నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోపే డబ్బులు చెల్లింపులు జరుగుతాయని జనగామ జిల్లా స్పెషల్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మండలం లోని కోమళ్ళ గ్రామంలో శుక్రవారం ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన మొత్తం 34 మంది రైతుల ధాన్యం రాశులను పరిశీలించి నలుగురు రైతుల ఆన్లైన్ చెల్లింపుల వివరాలు లేకపోవడంతో వెంటనే నమోదు చేయాలని ఏఈఓ ను ఆదేశించారు. కాంటాలు వేయడం లో జాప్యం చేయవద్దని 24 గంటలలో రైతులకు చెల్లింపులు కావాలని ఆదేశాలిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తాలుపట్టిన, తేమశాతం 17 లోపు ఉన్న వారివి వెంటనే కాంటాలు వేసి దాన్యం రవాణా చేయాలని ఆదేశించారు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. రైతులతో మాట్లాడుతూ వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులు మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని మోసపోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తహసిల్దార్ మొహసీన్, ఏపీఎం కె. సారయ్య,సీసీ రీనావతి రైతులు అన్నపురెడ్డి, రాజిరెడ్డి, చంద్రయ్య, వెంకటస్వామి, కొనుగోలు కమిటీ సభ్యులు రోహిణి, సువార్త, అరుణ్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

## కలెక్టర్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్8,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025, స్పెషల్ క్యాంపెయిన్ ను అర్హులైన వారందరూ వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.18 సంవత్సరాలు నిండిన వారు లేదా జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని కొత్త ఓటరు నమోదుకు ఫారం 6, జాబితాలో అభ్యంతరాల కోసం ఫారం 7, ఓటరు వివరాలలో సవరణలు చేయడానికి ఫారం 8, ఇంటి చిరునామా మార్పు సవరణలు కొత్త ఎపిక్ దివ్యాంగుల గుర్తింపు మొదలైనవి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రత్యేక క్యాంపైనింగ్ నేడు, రేపు (అనగా) నవంబర్ 9, 10 తేదీలలో ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బూతు స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) ఆయా పోలింగ్ బూతుల వద్ద అందుబాటులో ఉంటారని ఏదైనా సమస్యలు ఓటరు సవరణలు వివరణలు సరి చేసుకోవాలని, కొత్త ఓటరుగా నమోదు చేసుకొనుటకు ఈ ప్రత్యేక క్యాంపైనింగ్ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.ఓటరుగా నమోదు చేసుకునేందుకు వెబ్సైట్ లేదా



ఓటర్, హెల్ప్ లైన్, మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం

## జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి

వర్ధన్నపేట.నవంబర్08(మేజర్ న్యూస్ సూర్య): రైతులు ఆయిల్ పామ్ సాగుతో ఆర్థికంగా బలపడతారని,కొత్తగా ఆయిల్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహిస్తూ ప్రోత్సాహకాలను అందజేస్తుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద





గ్రామానికి చెందిన రైతు తక్కల్లపెళ్ళి సత్యనారాయణ ఆయిల్ పామ్ క్షేత్రంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి అధికారులు ఆయిల్ పామ్ తోటను పరిశీలించి రైతు అవలంబిస్తున్న విధానాలు అడిగితెలుసుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల



సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చిన రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది అని ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జిఎం సతీష్ నారాయణ్,హెచ్ఓటీ రాకేష్,ఫీల్ ఆఫీసర్ దేవరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజ మార్గం

### -లోక్ అదాలత్ ను ఉపయోగించు కోండి

### -జడ్జీలు న్యాయవాదుల ర్యాలీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్8,మేజర్ న్యూస్(సూర్య): లోక్ అదాలత్ ను ఉపయోగించుకోండి కేసులను రాజీ చేసుకోండి, రాజీమార్గమే రాజ మార్గమనే నినాదాలు గల ప్లకార్డులు చేబూని మహబూబాబాద్ కోర్టుకు చెందిన జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జి సురేష్ మరియు జూనియర్ సివిలీజడ్జి, తిరుపతి, న్యాయవాదులు కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది జిల్లా కోర్టు ప్రాంగణము నుండి కూరగాయల మార్కెట్, రైల్వే స్టేషన్, నెహ్రూ చౌరస్తా







మీదుగా తాసిల్దార్ కార్యాలయం నుండి తిరిగి కోర్టు వరకు నవంబరు 9న జరుగు జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జడ్జి సురేష్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అనేకమందికి ఉచిత న్యాయ వాదులను నియమిస్తూ వారికి న్యాయసహాయం అందించి ఆదుకోవడం జరుగుతుందుని అదే విధంగా దిక్కుమొక్కు లేని జైల్లలో మగ్గుతున్న అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయవాదులను నియమించి వారిని జైల్లో



నుండి విడిపించడం జరుగుతుందని, జాతీయస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ లు నిర్వహించి వేళల్లో కేసులను పరిష్కరించి ముద్దాయిలకు విముక్తి కల్పించడం కల్పించడమే గాక అనేక రకాల సేవలను అనగా ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడం, ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా బాధితులకు న్యాయ సలహాలు, న్యాయ సహాయము అందించడం వంటి సేవలను అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ చూరగొన్న జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారు ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోప్రభుత్వ న్యాయవాది వెంకటస్వామి, సీనియర్ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, మరియు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

#### కేజీవీబీ బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి

## రూ.3 కోట్ల 25 లక్షల శంకుస్థాపన

### ఎంపీ.డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వెలేరు నవంబర్ 08 సూర్య న్యూస్: మండలంలోని గోళ్ల కిష్టం పల్లి గ్రామంలో 3 కోట్ల 25 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న కేజీబీవీ బాలికల జూనియర్ కళాశాలను నూతన భవన నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియ శ్రీహరి శంకుస్థాపన చేశారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా బోధనలోనూ, వసతులను కల్పించడంలోనూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా కేజీబీవీ పాఠశాలలను నిర్వహిస్తుందని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో మొదట కేవలం పదో తరగతి వరకు బోధన ప్రారంభించగా.. ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి గతంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్నపుడు బాలికల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కేజీబీవీలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలనే కృషి ఫలించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పే బ్యాక్ టు సొసైటీ విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కలిస్తున ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం ఎంపీ విద్యార్థినులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూబాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కేజీబీవి లను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేసారు. కార్పొరేటుకు దీటుగా గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలన్నారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాగ్రత్తగా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఇఓ వాసంతి, ఆర్డిఓ రమేష్ రాథోడ్, ఈ ఈ నరేందర్ రెడ్డి, డి ఈ రవీందర్, ఎమ్మార్వో, కోమి ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న ఎంఈఓ విమల ,రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

---

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 08 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు .శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా నోడల్ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక, మండల ప్రత్యేక అధికారులు, డీఈఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ ఫారాలు మండలాలకు సరఫరా చేసినట్లు తెలిపారు. సర్వేలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన స్టేషనరీ పంపిణీ చేసినట్లు తెలిపారు. నవంబర్ 9వ తేదీ నుంచి జిల్లాలో సర్వే ప్రారంభం అవుతుందని, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర ఇంటింటి సమాచారం సేకరణ చేయాలని పేర్కొన్నారు. సరిగ్గా ఉదయం 8 గంటలకు సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వేలో ఉండాలని, సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని నూరు శాతం విధులకు హాజరు కావాలని, హాజరుపై నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. కాటారంకు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లికి ఆర్డిఓ మంగిలాల్ నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయి లో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియమించిన ఎన్యుమరేటర్లు వెంటనే రిపోర్టు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే విధులు చాలా తప్పనిసరి అని, ఇది వాలంటరీ పని కాదని తప్పనిసరిగా చేయాల్సిన బాధ్యతని, దీనిపై నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సర్వే ఫారాలను భద్రంగా భద్రపరచాలని ఒక్క ఫారం బయటికి వెళ్ళడానికి అవకాశం లేకుండా భద్ర పరచాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఫారాల్లో మాత్రమే వివరాలు నమోదు చేయాలని, ఎలాంటి డూప్లికేట్ ఫారాలను అనుమతి లేదని



తెలిపారు. ప్రతి రోజు 20 ఇండ్లు సర్వే చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ బ్లాకు 175 కంటే ఎక్కువ గృహకు ఉంటే బై నంబర్లు నమోదు చేయాలని సూచించారు.అనంతరం అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓ లతో సన్నద్ధతపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబూరావు, డిపిఓ నారాయణ రావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, డిఈఓ రాజేందర్, మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# అటుకెక్కిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు

### బిఆర్ఎస్ ప్రభుత్వంలో
### మంజూరు అయిన పనులకు శంకుస్థాపనలా?
### తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి
### బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వర్ధన్నపేట, 08 నవంబర్(మేజర్ న్యూస్ సూర్య);కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ఆరు గ్యారెంటీల అమలును అటుకెక్కించి హైడ్రా,మూసీ పునరుజ్జీవం పేరుతో రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టిస్తుందని వర్ధన్నపేట మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు ఆరోపించారు.శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ



చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం అయిన ఆరు గ్యారంటీలు ఇవ్వడానికి చేతకాలేదు,ఆరు గ్యారంటీలు ఎందుకు ఇవ్వరు, ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేర్లు మార్చింది తప్ప ఏ ఒక్క పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో లాక్కోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి అని విమర్శించారు.పరిపాలన సజావుగా నడపటం చేతకాదని ఒప్పుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సుమారు 24కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని,నాటి ప్రభుత్వం ఇచ్చిన నిధులను, పనులనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టినట్లు చెప్పుకొని శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.రైతు రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు.పంటకు 500మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని,ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదని దుయ్యబట్టారు.గ్రామాల్లో వేసే శిలాఫలకాలు గ్రామాల్లో వేయకుండా,గ్రామాల్లోకి వెళ్లకుండా పట్టణంలో శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అనంతరం మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి మాట్లాడుతూ మండలంలోని 15గ్రామాల్లో 15 మహిళా సమైక్య భవనాలు,కుల సంఘాల భవనాలకు గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేయడం జరిగింది అని.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఇప్పటి వరకు గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడంలేదని తెలిపారు.కేఏన్ఆర్ సహకారంతో సీఎస్సార్ నిధుల నుండి వర్ధన్నపేట



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి నిధులు మంజూరు చేసి పనులు కూడా పూర్తి చేయడం జరిగింది అని.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావచ్చిన ఒక్క పింఛన్ కూడా కొత్తది ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం లోనే సమగ్ర కుటుంబ సర్వే చేయడం జరిగిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేసేందుకు స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కుటుంబ సర్వే చేపట్టిందని ఆరోపించారు.75 ప్రశ్నలతో సర్వే చేయడం అంటే ప్రజలను వేరు చేసేందుకా లేక ప్రజలకు లబ్ది చేకూరెందుకా? అని ప్రశ్నించారు. కుటుంబ సర్వే ద్వారా ప్రజల మూడ్ ను డైవర్ట్ చేసి ప్రభుత్వ తప్పిదాలను కప్పి పుచ్చుకోవాలనే ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,కౌన్సిలర్ తోటకూరి రాజమణి,నాయకులు పెంచికల కుమారస్వామి ,పూజారి రఘు,పిట్టల రాజు,ఐత ఎల్లయ్య,పస్తం రాజు, మన్నూరు సోము, కొండేటి సుధాకర్,ఎండీ రహీమ్, వసంత్ నాయక్,రాము నాయక్,రామన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కోట గుళ్ళ లో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి నూనె వితరణ

గణపురం నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య:కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఈనెల 15న కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కోట గుళ్ళ లో నిర్వహించే దీపోత్సవానికి వరంగల్ కు చెందిన పుల్లూరి శ్రవణ్ కుమార్ సరిత దంపతులు నూనె క్యాన్ తో పాటు దాన బస్తాలను, గణపురం మండల కేంద్రానికి చెందిన బోనాల ఉమాదేవి రాజమౌళి దంపతులు, హనుమకొండ గోపాల్





పూర్ కు చెందిన వంగళ సుప్రజా, శ్రావణ్ కుమార్, కమలాపూర్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల రజిత సర్వోత్తమ్ రెడ్డి, వరంగల్ మట్టేవాడకు చెందిన కావ్య శ్రీనివాస్ చారి, మన్యం మంగమ్మ , త్రిపాటి దంపతులు, వరంగల్ కు చెందిన నిరు మల్ల సునీత ఆంజనేయులు దంపతులు నూనె క్యాన్లను అందజేశారు. దీపోత్సవానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## పంచకూట శివాలయ ప్రతిష్ట మహోత్సవం

### దర్శించుకున్న చల్లా దంపతులు

ఆత్మకూరు నవంబర్ 08,( సూర్య న్యూస్):మండల కేంద్రంలోని పంచకూట పార్వతీదేవి సమే మహాదేవ స్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు శుక్రవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణోత్సవానికి పట్టువస్త్రాలు సమర్పించారు.వేదపండితులు చల్లా దంపతులకు ఆశీర్వచనం





చేయగా,ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. 11వ శతాబ్దపు కాలం నాటి ఈ ఆలయాన్ని పునః నిర్మాణం చేయాలనే సంకల్పంతో 5 ఏండ్లు కృషిచేసిన ఆలయ పునః నిర్మాణ కమిటీని అభినందించారు.సహకరించిన దాతలకు,గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆ పరమేశ్వరుని దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ లేకుండా చేప పిల్లల పంపిణీ

### ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న పాలకవర్గం
### ప్రైవేట్ కార్యక్రమంగా నిర్వహణ



గణపురం నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో శుక్రవారం మత్స్యశాఖ ఉన్నతాధికారులు లేకుండా సుమారు 8 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రైవేటు కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు. గతవారం చేప పిల్లల విత్తనాలు సరిగా లేవని మత్స్యకారులు చేప పిల్లలను తెచ్చిన వాహనాలను తిప్పి పంపించిన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం మండల కేంద్రానికి మూడు రకాల చేప పిల్లల విత్తనాలు రాగ జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లేకుండానే కాంట్రాక్టర్ పాలకవర్గం పంపిణీ చేశారు. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం లక్షల రూపాయలు వెచ్చించి చేప పిల్లలను పంపిణీ చేస్తున్నప్పటికీ ప్రైవేట్ కార్యక్రమంలా పాలకవర్గం నిర్వహిస్తుంది. ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండా గోప్యంగా చేప పిల్లలను ఆయా గ్రామాలకు పంపించడం చర్చనీయాంశంగా మారింది. కేవలం కాంట్రాక్టర్ సమక్షంలోనే ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగింది. కనీసం మీడియా కూడా సమాచారం ఇవ్వకుండా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## సైక్లింగ్ పోటీల్లో చెల్పూర్ విద్యార్థుల ప్రతిభ



గణపురం (రూరల్) నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సైక్లింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చెల్పూర్ విద్యార్థిని విద్యార్థులు జనగామ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్, పిడి సాంబరాజు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు పుర ప్రముఖులు విద్యార్థి నీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కులగణన సర్వే దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుంది**

**బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకున్నది**

**గతంలో వరంగల్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదు**

**ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, నవంబర్8,మేజర్ న్యూస్(సూర్య):గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వరాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసిందని ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లాస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక మహిళలందరూ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారని





యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు.పేదలకు అందరికీ కూడా ఇవాళ రేవంతన్న పెద్దకొడుకయ్యి 10 లక్షల గుండె ధైర్యం ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలయ్యాయి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలు ఇబ్బందులు పడకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని ఎంపీ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరంగల్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి సీఎం తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో త్వరలోనే నగర రూపురేఖలు మారనున్నాయని ఎంపీ తెలిపారు. వరంగల్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతుందని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తో పాటు మామునూరు ఎయిర్పోర్ట్ జిల్లా ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వే దేశానికి రోల్ మోడల్గా నిలుస్తుందని అన్నారు. ఈ సర్వే అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో దోహద పడుతుందని అన్నారు. బూటకపు గుజరాత్ ను రోల్ మోడల్ గా చూపించి ప్రదాని అయినటువంటి మోడీకి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం అసలైన రోల్ మోడల్ గా చూపిస్తామన్నారు. 2029లో రాహుల్ గాంధీ గారు ప్రధాని కావడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూసీఎం



రేవంత్ రెడ్డి అలుపెరుగని పోరాట యోధుడని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోని అగ్ర రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు, రైతులకు అండగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్న గొప్ప నాయకుడు ఆయనని పేర్కొన్నారు. ఒకే సారి 31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కు దక్కుతుందన్నారు. అయినా కొందరు పనిగట్టుకుని పసలేని లేని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నియంత పోకడలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. బిజెపి నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం పై ఏమాత్రం చిత్త శుద్ధి వున్నా కేంద్రం నుంచి 50 వేల కోట్లను గ్రాంట్ గా తీసుకు వచ్చి అప్పుడు ప్రజల ముందుకు వచ్చి మాట్లాడాలని డిమాండ్ చేశారు. తాను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు.అనంతరం పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్వర రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,చిల్పూర్ గుట్ట మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి, నీల వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, నాగరబోయిన యాదగిరి, జీడీ రామచందర్,ఎడ్ల వెంకటస్వామి, పోలేపెల్లి రంజిత్ రెడ్డి,తాళ్లపల్లి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

**రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొంటుంది**

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి**

గీసుగొండ నవంబర్ 8 మెజరాకనేస్ (సూర్య) ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గీసుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం





గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని,రైతులు దళారులను ఆశ్రయించి మోస పోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ రియాజుద్దీన్,ఏవో హరి ప్రసాద్ బాబు,సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన దళిత బంధు లబ్ధిదారులు

గీసుగొండ నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య)రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ ని కోరారు.కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్,కోట ప్రమోద్,బొమ్మల శంకర్,బండి రాజు,అన్వేష్ నమిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఆర్టీవోను సన్మానించిన బిజెపి యువమోర్చా నాయకులు



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 8 (మేజర్ న్యూస్): బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నూతనంగా వచ్చినటువంటి ఆర్టీవో శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి వెంకటేష్, జిల్లా ప్రధానకార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, ఉపాధ్యక్షులు మెరుగు కృష్ణ మూర్తి, అధికార ప్రతినిధి చాతరాజు విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంతరెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి**

తొర్రూర్ నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య ): తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన మహోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించి,కేక్ కట్ చేసి,ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు,తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశ్విని రెడ్డి.ఎమ్మెల్యే వెంట తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, తోరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ,నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు హామ్య నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్



తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు సోమా రాజ శేఖర్ నాయకులు,పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కోతల పై హర్వేస్టర్ల తో సమీక్ష



ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట, మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి 9వ తేదీ శనివారం, 10వ తేదీ ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డేస్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.



## రైతులకు నష్టం జరగకుండా వరి కోతపై హర్వేస్టర్లు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి నవంబర్8 మేజర్ న్యూస్(సూర్య): వరి కోతల పై హర్వేస్టర్ల కు సరైన అవగాహన కల్గి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి కోత యంత్రం యజమానుల తో(హర్వేస్టర్ల తో) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంట పూర్తిగా వరి నారుమల్లు ఎండిపోయాక మాత్రమే వరి కోతలు చేపట్టాలని హర్వేస్టర్లకు సూచించారు. మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారూలచే మండలాల వారీగా రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి రైతులు పండించిన వరి పంట కోత కు ఎప్పుడు వస్తాయనే విషయం పై క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు నిర్ధారించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ను ఆదేశించారు. రైతుకు లాభం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం,రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రవీందర్,అదనపు కలెక్టర్ ఇంచార్జీ,డిఆర్వీ విజయలక్ష్మి, ఆర్డీవో జి.లక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి,డిసి ఎస్ ఓ కిష్టయ్య,డియంవో సురేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరితగతిని పూర్తి చేయాలి

**మావోయిస్టులపై నిరంతంగా నిఘా ఏర్పాటు చేయాలి**

**గంజాయి రవాణాలను పూర్తి మొత్తంలో అరికట్టాలి : ఎస్పీ శబరిస్**



వాజేడు నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య:ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ ములుగు ఎస్పీ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ లోనే ఉన్న పెండింగ్లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు . పోలీసు ఉద్యోగం బాధ్యత తో కూడుకున్నదని క్రమశిక్షణతో పని చేయాలని ఎవరితో దురుసుగా ఉండకూడదని వచ్చిన ఫిర్యాదుదారులకు సహకరించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. వార్షిక తనిఖీలలో భాగంగా పేరూరు పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్లో ఉన్న ఆయుధ సామాగ్రిని వాటి పనితీరును ఆయన పరిశీలించారు. అనంతరం పేరూరు పోలీస్ స్టేషన్ చతిస్గఢ్ బోర్డర్లో ఉన్నందున మావోయిస్టు కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉందని వాటిని దీటుగా ఎదుర్కోవాలని, అంతే కాకుండా గంజాయి రవాణా వంటి వాటిని పూర్తి మొత్తంలో కట్టడి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డిఎస్పీడీసీఆర్ బి రాములు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# హర హర మహాదేవ శంభోశంకర

**శివనామ స్మరణతో మార్మోగిన ఆత్మకూర్**

**అంగరంగ వైభవంగా పంచకూట శివాలయం పున ప్రతిష్ట**


**వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య యంత్రాలు విగ్రహాల ప్రతిష్ట**

**కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం**

**వేలాదిగా తరలివచ్చి దర్శించుకున్న భక్తులు**

**ఊరంతా పండుగ వాతావరణం**

ఆత్మకూరు నవంబర్ 08, (సూర్య న్యూస్):మండల కేంద్రంలో పూర్తిగా రాతి కట్టడంతో నిర్మించుకున్న పంచకూట శివాలయం పున ప్రతిష్ట మహోత్సవాలు మహోత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి వేద పండితులు శివ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో శివలింగాలు పార్వతి మాత, గణపతి , కుమారస్వామి నవగ్రహాల యంత్రాలు విగ్రహాలను వేద మంత్రాల మధ్య ప్రతిష్టించారు. యాగ శాలలో హోమాలు నిర్వహించారు. ప్రతిష్టల అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనాలు చేసుకున్నారు సాయంత్రం శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మార్మోగింది, ఆత్మకూరు మండల కేంద్రంలో కని విని ఎరగని రీతిలో వేలాది సంఖ్యలో భక్తులు తరలి రాగా పండుగ వాతావరణం ఏర్పడింది. వచ్చిన భక్తులకు ఇనగాల చారిటబుల్



ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మహాదేవ స్వామిని దర్శించు కున్నారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణం కనిపించింది గ్రామస్తులు బంధువులను పిలుచుకొని కుటుంబ సమేతంగా దర్శనాలు చేసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు. సిఐ సంతోష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.కార్యక్రమం లో కమిటీ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



చెన్నారావుపేట నవంబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి సహకారంతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దమనిషి అబ్బదాసి యాకయ్య, కన్నం కుమార్, యువ నాయకులు అబ్బదాసి దిలీప్, జన్ను శ్రీను, కన్నం విజయ్, తిక్క ప్రకాష్, జన్ను శ్రీకాంత్, గుండె చంటి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



గీసుగొండ నవంబర్ 8 న్జెర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు ముక్కెర సతీష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి నివాసంలో ఆయన చిత్రపటానికి పరకాల మాజీ శాసనసభ్యులు ధర్మారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరుగు రవీందర్ అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



వర్ధన్నపేట, 08 నవంబర్ (మేజర్ న్యూస్ సూర్య); తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కోసి,మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు అనంతరం పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎంతో అణచివేతకు గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు రేవంత్ రెడ్డి ఎంతో మనోధైర్యం కల్పించారని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి దొరల నియంత పాలనను అనగదొక్కి ప్రజా నిర్ణయంతో అధికారంలోకి రావడం జరిగింది.అని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రేవంత్ రెడ్డి చేసిన సేవలు ఎంతో హర్షనీయమని కొనియాడారు.రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను తప్పక నెరవేరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మెట సుదీర్,తుమ్మల రవీందర్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు బచ్చు గంగాధర్ రావు,కర్ర మాలతి రెడ్డి, నాయకులు మహ్మద్ అఫ్సర్,చిదురాల కుమారస్వామి,వడ్లకొండ ఎల్లగౌడ్,బండి కుమార్, శివరాత్రి వెంకటనర్సు,మంజూర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం శివ ఆద్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు

### పేదలకు దుప్పట్లు పంపిణీ

### వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ




గీసుగొండ నవంబర్ 8 మెహర్ న్యూస్ (సూర్య): బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని కొండా వీరాభిమాని,కాంగ్రెస్ నాయకులు బొల్లం శివ అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండా దంపతుల ఆదేశాల మేరకు ధర్మారంలో సిఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని 16 డివిజన్ ధర్మారం గ్రామంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశామని, గొర్రెకుంటలోని వృద్ధ ఆశ్రమంలో వృదుల మధ్య కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీ చేసినట్లు తెలిపారు.పేద ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్న సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మంగపేట, నవంబర్ 8, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురం శ్రీ విగ్నేశ్వర గ్రామ సంఘం, నర్సింహా సాగర్ లోని శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి గ్రామ సంఘ సెర్ప్ డిఆర్ డిఏ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు శుక్రవారం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా డిపిఎం గోవింద్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం సన్న రకంకి 2320/-, దొడ్డు రకంకి 2300/- ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏ పి ఎం అప్పారావు, సీసీలు శ్రీను, తార కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### బిసి కులగణన సర్వేలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలి

#### వరంగల్ జిల్లా బిసి యువజన సంఘం అధ్యక్షులు తండ రాజు గౌడ్



చెన్నారావుపేట నవంబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): బిసి కులగణన సర్వేలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని వరంగల్ జిల్లా బిసి యువజన సంఘం అధ్యక్షులు తండ రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం చెన్నా రావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కుల గణన చేయాలని ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనతో గ్రామాలలోని పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. అంతేకాక పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఈ గణన ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కావున గ్రామాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కులగణనను అడ్డుకునే ప్రయత్నం చేస్తు న్నాయని ఇది న్యాయం కాదని అన్నారు. ఈ కులగణనకు సహకరిస్తున్న టువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులందరికి తెలంగాణ రాష్ట్ర బిసి ప్రజలు, విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట నవంబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): చిన్నారి రక్షితని అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఒంటరి బాబు-సుహాసిని దంపతుల కుమార్తె రక్షిత నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారిని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల శ్రీను, ఒంటరి రాజు, షేక్ ఖాయాజ్, కరెడ్ల శివ, ఒంటరి అశోక్, పడిదం రాకేష్, ఒంటరి రాజు, బాలకృష్ణ, నాని, ఈర్ల వీరన్న, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి



మంగపేట, నవంబర్ 8, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేటలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజుపేట కేంద్రంగా జనాభా సమీకరణ ఎక్కువ ఉంటారని బ్రాహ్మణపల్లి , కత్తి గూడెం , పెరకేలకుంట, దోమెడ, తక్కల్ల గూడెం, చింతకుంట , తిమ్మాపురం, సంగంపల్లి రమణక్కపేట, వాడగూడెం, పాలయగూడెం, చుంచుపల్లి ప్రాంతాలకు చెందిన పేద మధ్య తరగతి ప్రజలు మరియు పోటీ పరీక్షల కోసం సిద్ధం అయ్యే నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంట్టుందని ఆయన అన్నారు. అధికారులు విచారణ జరిపి రాజుపేట కేంద్రంగా గ్రంథాలయం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావు పేట నవంబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట ఆపరేషన్ డిఈఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ లు శుక్రవారం తెలిపారు. నేడు శనివారం ఉప్పరపల్లి, చెన్నారావుపేట విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ లైన్ల మరమతుల దృష్ట్యా ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## మహిళా సంఘాల సభ్యులతో ఓటర్ అవగాహన సదస్సు



నర్సింహులపేట నవంబర్ 8 సూర్యా మేజర్ న్యూస్. మహిళా సంఘాల సభ్యులతో ఓటర్ కు అవగాహన సదస్సు. శుక్రవారం మండల కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులతో ఓటర్ అవేర్నెస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీనిర్వహించి మహిళా సంఘాలతో ముగ్గుల పోటీలు ఏర్పాటుచేసి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్మోహన్ రావు, ఏపిఎం వీరయ్య, సీసీ భీముడు, వివోఏలు సునీత, సుశీల, వెంకట రాములు, రాణి తదితరులు పాల్గొన్నారు.


## భారతదేశ చరిత్రలో అతి ప్రాచీన కాకతీయులు నిర్మించిన మహాదేవాలయం

# దేశంలోనే ఏకైక పునర్వ్రతిష్టా పంచలింగాల శివాలయం

### పూర్తిస్థాయిలోరాతితో నిర్మాణం

### పేద పండితుల వేద మంత్రోచరణతో విగ్రహ ప్రతిష్టాపన

ఆత్మకూర్ నవంబర్ 08, (సూర్య న్యూస్): భారతదేశ చరిత్రలో కాకతీయులు నిర్మించిన 1200 సంవత్సరాల పాటు పూజలు అందుకుని మూడు కోట్ల 50 లక్షలతో పునర్నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహం ప్రతిష్టాప మహోత్సవ వేడుకలు పేద పండితుల వేదమంత్రోచనాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో 1200 సంవత్సరాల క్రితం అప్పటి రిషిశ్వరులు మునీశ్వరులు తపస్సు చేసిన పుణ్యభూమి లో దక్షిణ ముఖ పంచలింగాల శివాలయం నిర్మాణం చెయ్యాలని కాకతీయ రాజులకు సూచించినట్లు వేద పండితులు శివ కిషోర్ శర్మ తెలిపారు. వేదపండితుల ఆదేశాల అనుసారం కాకతీయ రాజులు ఆగమశాస్త్రం అనుసారం శివలింగ ఆకృతిలో పంచలింగాల శివాలయం నిర్మాణం చేశారని తెలిపారు. ఆత్మకూరు ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నా ఇన్ని సంవత్సరాల తర్వాత భారతదేశంలోనే పునర్నిర్మానం చేసుకున్న ఏకైక పంచలింగాల శివాలయం ను హైదరాబాదు వేద పండితుల చేత గణపతి హోమం, రుద్ర హోమం నిర్వహించిన అనంతరం గణపతి విగ్రహ ప్రతిష్టాపన, నైరుతి లింగం, వాయు లింగం, దక్షిణముఖ లింగం, ఆగ్నేయ లింగం,ఈశాన్య లింగ ప్రతిష్టాపన వేద పండితులు వేదమంత్రోత్సవాలతో సన్నాయి వాద్యలు, మేళ తాళాల తో నిర్వహించారు. పార్వతీ మాత ప్రతిష్టాపన, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహ ప్రతిష్టాపన, జంట నాగుల ప్రతిష్టాపనతో పాటు కుంభాభిషేకం, కలశ ఆరాధనను వేద పండితులు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు.వేలాదిగా పాల్గొన్న



భక్తులు కనులారా దర్శించుకుని తన్మయం చెందారు. భక్తులు భారీగా తరలి రావడంతో సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ను, రోప్ పోలీస్ పార్టీ నీ ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూశారు.







ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి దంపతులు, మాజీ నగర మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, రాజు రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు వంగాల సమ్మిరెడ్డి, తో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు, వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



చిట్యాల నవంబర్ 08, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు శుక్రవారం మం డల కేంద్రంలో ఘనంగా నిర్వ హించారు..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరు పతి అధ్యక్షతన కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి జన్మదిన వేడుకలు నాయకులు కా ర్యకర్తలు జరుపుకున్నారు . అ నంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం లో కాం గ్రెస్ పార్టీని బలోపేతం చేసి, బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేశారని, రాష్ట ప్రజలందరిలో కార్య కర్తల్లో మనో ధైర్యాన్ని నింపి, గత 10 నెలలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రానీ పేర్కొన్నారు. సీఎం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి , జిల్లా అధికారప్ర తినిధి దొడ్డి కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు గడ్డం కొమురయ్య, గుండెపు రవీందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మండల నాయ కులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ఏకు మం డల అధ్యక్షులు బోట్ల రవి, నంద రాజు, నేరళ్ల సమ్మయ్య, పర్లపెల్లి కుమార్, రాజ్ మొ హ్మద్ ,చంద్రకిరణ్ గౌడ్,గో ల్కొం డ నాగరాజు, గోపగాని శివగౌడ్, రాంబాబు, సుమన్ పాల్గొన్నారు.



## పకడ్బందీగా సమగ్ర సర్వే నిర్వహించాలి

జఫర్ గడ్, నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: పగడ్బందీగా సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి రాధా కషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమన్ అన్నారు. శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారం లలో ఏవిధంగా నమోదు చేయాలి అని మండలం లోని అందరు సూపర్ వైజర్ లు, ఎన్యుమెరేటర్ లకు శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఫారం ల పొందుపరిచిన సమగ్రంగా ఇం టింటి సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శంకరయ్య, ఎంఈఓ ఫర్వేజ్ పిట్టల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జఫర్ గడ్, నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ని బీసీ హాస్టల్ వద్ద కాంగ్రెస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ హాస్టల్ వద్ద కేక్ కట్ చేసి, విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే నాలుగు సంవత్సరాలలో ఆరు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి ప్రజలకు తీసుకు వెళ్తూ వెళ్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం (రూరల్) నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: మండలం లో నిఅప్పయ్యపల్లి గ్రామానికి చెందిన వంగరాజు, మమత దంపతుల కుమార్తె నవ్య శ్రీ నూతన వస్త్రఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ నరసింహారావు , మాజీ సర్పంచ్ ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి , మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గ్రామకమిటి అధ్యక్షులు ఎల్లవేణి భద్రయ్య , మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య, పిల్లి రాజయ్య ముక్కెర సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జీ ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బి వరుణ్ సందేశ్



నర్సింహులపేట నవంబర్ 8 సూర్య మేజర్ న్యూస్: ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయిలకు పోటీకైనా బి వరుణ్ సందేశ్ నర్సింహులపేట హై స్కూల్ కు చెందిన తొమ్మిదో తరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి బి వరుణ్ సందేశ్ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడి శంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 5 న వరంగల్ లో జిల్లా స్తాయి ఎస్ జి ఎస్ అండర్ 14 బాలుర విభాగంలో రాణించి ఉత్తమ ప్రతిభ కనపరచడంతో యాదాద్రి భువనగిరి జిల్లా యం తుర్కపల్లి మండలం, మాదాపూర్ గ్రామంలో ఈ నెల 8, 9 న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వరుణ్ సందేశ్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం సుమారు రూ. 3 వేల ఆర్థిక తోడ్పాటును అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం వెంకట్ రెడ్డి, పిడి శంకర్ నాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



## టేకుమట్లలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: పేదరిక నిర్మూలన కోసం ఇందిర గాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలకు కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త పథకాలకు శ్రీకారం చుట్టి ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ సత్వర అభివృద్ధి జరగాలని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రలో నష్టపోతుందని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి సర్వనాశనం చేస్తున్న క్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి, ప్రజలను మేధావులను నాయకులను కలుపుకొని కెసిఆర్ ప్రభుత్వ ఆగడాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ఎన్నో కేసులు ఎదుర్కొని, ఆర్థికంగా మానసికంగా సమస్యలకు గురైన కూడా తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి అయిన తర్వాత, సకల రంగాల్లో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంవత్సర కాలంలోనే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, రాబోయే 5 ఏళ్లలో సంక్షేమ పథకాలను గడపగడపకు అందిస్తూ ఇందిరమ్మ కలలు కన్న రాజ్యాన్ని నిర్మించుకోవడం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నాడన్నారు. ఆయన నిండు నూరేళ్ల ప్రజా క్షేత్రంలో ప్రజా ప్రతినిధిగా తన పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలిని ఆకాంక్షించారు. తెలంగాణని సకల రంగాల్లో దేశంలోనే అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్తాడని సతీష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు సదానందం.బండి రవీందర్ భూమి రెడ్డి.ఎడ్ల రమేష్.ఉపాధ్యక్షులు మాధా కొమురయ్య.మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్. జిల్లా నాయకులు ఒరంగంటి శేకర్ గౌడ్,ఆడేపు సంపత్.కత్తి సంపత్ గౌడ్ తోట గట్టయ్య.చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుమరుగుల సంపత్.మండల నాయకులు.సట్ల కొమురయ్య.కోయల చిరంజీవి వంగ నరేష్.వంగ కుమారస్వామి.పోలు దాసరి రాజేషం.సంగి రవి.బండ రగొత్తంరెడ్డి. ఎలబోయినా రాజేందర్, కుమారస్వామి.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లద్దునూరి ఐలయ్య.కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్,అన్ని గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనేటి రమేష్.వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్.టౌన్ ప్రెసిడెంట్ కొలుగూరి అనిల్.మండల యువజన కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

### ములుగు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు



తాడ్వాయి నవంబర్ 08మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ములుగు డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు అన్నారు.శుక్రవారం మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంలో రెండు సాధారణ ప్రసూతి జరిగిన తల్లి పిల్లల ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు చేసిన వైద్యులను అభినందించారు.రోడ్డు ట్రాఫిక్ యాక్సిడెంట్లో గాయపడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వ్యక్తికి చేసిన వైద్య సేవలను ఆసుపత్రి వార్డులను,లేబర్ రూములను ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్య సిబ్బందితో గోపాల్ రావు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా అసంక్రమంగా వ్యాధుల కార్యక్రమం స్క్రీనింగ్



వచ్చే ఫిబ్రవరి మాసం లో పూర్తి చేయాలని సిబ్బందికి చెప్పారు .ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అప్పుడే ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ పై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాత శిశు సంక్షేమ ఆరోగ్యము పోషకార జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్యాధికారి డాక్టర్. ప్రసాద్ డెమో సంపత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చిరంజీవి, డాక్టర్. మౌనిక,డీపీఎంఓ సంజీవరావు, పబ్లిక్ హెల్త్ నర్స్ ,హెల్త్ సూపర్వైజర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ ,స్టాఫ్ నర్సులు డాటా ఎంట్రీ ఆపరేటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ప్రజాసేవలో ముఖ్యమంత్రి పనితీరు అద్భుతం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్



ఆత్మకూర్ నవంబర్ 08, (సూర్య న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ మాట తప్పని మడుమతిప్పని నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. ఎన్ని రోజులు బ్రతికినమన్నది కాదు ఎట్లా బతికినమన్నదే ముఖ్యంఅని ఇలాంటి నాయకుడు పది కాలాలపాటు ప్రజాసేవ చేయాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సభ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు సమన్వయ కమిటీ మెంబర్లు సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు హైకోర్టు న్యాయమూర్తుల రాక




## అంబేద్కర్ భవన్లో న్యాయ సేవ సంస్థ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు

వరంగల్ లీగల్: నవంబర్ 8: మేజర్ న్యూస్ (సూర్య) న్యాయ సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవన్లో శనివారం ఏర్పాటు చేసిన న్యాయ సేవా సంస్థ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజయ్ పాల్, వరంగల్, హనుమకొండ జిల్లాల పోర్టు పోలియో న్యాయమూర్తి హైకోర్టు జడ్జి జస్టిస్ మౌషుమి భట్టాచార్య హాజరవుతారని, వరంగల్ ,హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ సేవా సంస్థల చైర్మన్లు బి.వి నిర్మల గీతాంబా, సిహెచ్ రమేష్ బాబులు శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. న్యాయ సేవ సంస్థ లక్ష్యాలు,ఉద్దేశాల పై అవగాహన కార్యక్రమంలో వివరిస్తారని తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, న్యాయవాదులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నత అధికారులు, ఆశ, అంగన్వాడి, మెప్మా కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొంటారని శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ నుండి వైకల్యం కలిగిన వారికి లింబ్స్, వీల్ చైర్లు, క్రచర్స్, హియరింగ్ ఎయిడ్స్ అందిస్తారని,ఇతర శాఖలు, యన్.జి.ఓ.ల నుండి వివిధ రకాలుగా లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అవగాహన సదస్సులో అందరూ పాల్గొని న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

తాడ్వాయి నవంబర్ 08మేజర్ న్యూస్ సూర్య: ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర మంత్రి సీతక్క,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు , తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రథసారధి,జన హృదయ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేకు కట్ చేసి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు, జిల్లా నాయకులు బెజ్జురి శ్రీను, బీసి సెల్ మండల అధ్యక్షులు,సింగిల్ విండో డైరెక్టర్ యాషాడపు మల్లయ్య ,మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామి,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి , పులి రవి,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, మండల నాయకులు,షేక్ ఆయుబ్ ఖాన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూషబోయిన రవి కుమార్,గౌరబోయిన బిక్షపతి, మర్రి నరేష్,కాల్వపల్లి గ్రామ కమిటీ



అధ్యక్షులు సిద్దబోయిన శ్రీనివాస్, సునావత్ శ్రీను,చర్ప స్వామి,కుర్రి పోషాలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా



దామెర సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని గోవిందు దాసు పులకుర్తి మరియు సానబోయిన కొమరమ్మ దామెర గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందినవారికుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం వారి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం వారితో మాట్లాడుతూ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంట దామెర మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు గండు రాము,మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, దామెర మాజీ ఎంపీటీసీ పోలేం కృపాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సిఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని సిఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమంలో దూసుకుపోతుందని అన్నారు. రైతు రుణమాఫీ,ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుబాయ్ లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



గీసుగొండ నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను దుబాయ్ లో ఘనంగా నిర్వహించారు.కొండా దంపతుల అనుచరులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డోలె చిన్ని,తోట వేణు,సత్యం, మురళీ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్



నరసింహుల పేట నవంబర్ 8 సూర్యా మేజర్ న్యూస్. ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్. మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో ప్రియతమ నేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,పట్టణాధ్యక్షులు రామకృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రునాయక్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులుకాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు





మహబూబాబాద్, నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):–తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం పట్టణ అధ్యక్షుడు గణపురం అంజయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణ సంచాలను కాలుస్తూ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డిపాల్గొన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు, వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## సిపిఐ (ఎం) మండల నూతన కమిటీ ఎన్నిక

**- మండల కార్యదర్శిగా గుండగాని మధుసూదన్**

**- సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**



మరిపెడ,నవంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ(ఎం) మరిపెడ మండల నూతన కమిటీ 7గురు సభ్యులతో ఎన్నుకున్నట్లు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ మండలంలో సిపిఐ(ఎం) ను అన్ని గ్రామాలకు విస్తరించే విధంగా కృషి చేయాలని వీరయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మండల 9వ మహాసభ నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గుండెపుడి గ్రామానికి చెందిన గుండగాని మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా బాణాల రాజయ్య,కందాల రమేష్,బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత,కొండ ఉప్పలయ్య,జిన్న లచ్చయ్య,ఉన్నారని తెలిపారు. ఈ మహాసభలో తీసుకున్న ఉద్యమ కర్తవ్యాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ప్రజా ఉద్యమాల నిర్వహణకు అవసరమైన నాయకత్వం సిద్ధం చేయాలన్నారు. అట్లాగే ఈనెల 16,17 తేదీలలో దోర్నకల్ మండల కేంద్రంలో జరిగే సిపిఐ(ఎం) జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుండి వీరన్న,ఖమ్మం అర్బన్ మండలం కార్యదర్శి బత్తిని ఉపేందర్,షేక్ షరీఫ్ నాయకులు మౌలానా,అల్లి శ్రీనివాస్ రెడ్డి,బయ్య సురేష్, వెంకటేష్,గణేష్,ప్రమీల, ప్రియాంక,మహేష్, ఉప్పలయ్య, గంగరాజు, రామ్మూర్తి,స్వామి తదితరులు పాల్గొన్నారు

# కొత్త రేషన్ కార్డ్స్, ఆసరా పెన్షన్స్ ఇవ్వరా



**- సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి**

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

మరిపెడ,నవంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డ్స్,ఆసరా పెన్షన్లు మంజూరి చేయకపోవడం శోచనీయమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ మరిపెడ మండల కౌన్సిల్ సమావేశం చలమల రవి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డ్స్ ఆసరా పెన్షన్లు సంవత్సరాల తరబడి ఇవ్వకుండా తాత్సర్యం చేయడం తో అనేకమంది పేదలు ఇబ్బందులు పడ్డారని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతుందే తప్ప ఆచరణలో తెల్ల రేషన్ కార్డ్స్ ఆసరా పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరమని ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ సభల ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలని, రైతాంగానికి రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీని పరిపూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ శత జయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాలను సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అబ్దుల్ రషీద్ బుర్ర సమ్మయ్య సోమనబోయిన కృష్ణ గంట వెంకన్న రాసాల వీరేందర్ తొట్ల లింగయ్య అక్కినపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండలంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు



ఇనుగుర్తి, నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం కొమటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,దేవులపల్లి వెంకన్న,కొట్టం మహేందర్,గుజ్జునూరి బాబురావు,కొట్టం రాము,మామిడి జనార్ధన్,మలిశెట్టి శ్యామ్,తమ్మడపల్లి యాదగిరి,భూక్య వెంకన్న,బానోత్ సూర్య,నబి మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం




మహబూబాబాద్,నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):–జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబాబాద్ కోర్టుకు చెందిన జడ్జీలు, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ ను ఉపయోగించుకోండి కేసులను రాజీ చేసుకోండిని, రాజీమార్గమే రాజ మార్గమనే నినాదాలు గల ప్లకార్డులు తో జిల్లా కోర్టు ప్రాంగణము నుండి కూరగాయల మార్కెట్, రైల్వే స్టేషన్, నెహ్రూ చౌరస్తా మీదుగా తాసిల్దార్ కార్యాలయం నుండి తిరిగి కోర్టు వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జడ్జి సురేష్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అనేకమందికి ఉచిత న్యాయవాదులను నియమిస్తూ వారికి న్యాయసహాయం అందించి ఆదుకోవడం జరుగుతుందని అదే విధంగా దిక్కుమొక్కు లేని జైల్లలో మగ్గుతున్న అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయవాదులను నియమించి వారిని జైల్లో నుండి విడిపించడం జరుగుతుందని, జాతీయస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ లు నిర్వహించి వేలల్లో కేసులను పరిష్కరించి ముద్దాయిలకు విముక్తి కల్పించడం కల్పించడమే గాక అనేక రకాల సేవలను అనగా ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడం, ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా బాధితులకు న్యాయ సలహాలు, న్యాయ సహాయము అందించడం వంటి సేవలను అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ చూరగొన్న జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మహబూబాబాద్ వారు ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రభుత్వ న్యాయవాది వెంకటస్వామి, సీనియర్ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య,హౌమరియు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



కేసముద్రం ,నవంబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా కొంపల్లి లోని సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో జరగనున్న 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాస్కెట్ బాల్ పోటీలకు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి పందుల గణేష్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. గత నెలలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన ఎంపికలో గణేష్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి.డి కొమ్ము రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి గణేష్ ను పాఠశాల హెచ్ఎం బందెల రాజు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు



## కార్తీక పౌర్ణమి రోజున ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని ఆహ్వానించిన దేవాలయ కమిటీ

తొర్రూర్ నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య నంబర్ 15 కార్తీక పౌర్ణమి సందర్భంగా మహబూబాద్ రోడ్ లో ఉన్న అయ్యప్ప స్వామి టెంపుల్ లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు మరియు అయ్యప్ప స్వాములకు భోజనాల ఏర్పాట్లు చేయడం జరిగిన దని దేవస్థాన కమిటీ తెలిపినది. అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని మరియు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని ఆహ్వానించడం జరిగినదని కమిటీ నిత్వాహకులు దారం ప్రసాద్ బిజ్జాల అనిల్ కుమార్ వల్లపు మధు రేవూరి శ్రీనివాస్ తెలిపినారు.

# నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు



దేవరుప్పుల నవంబర్ 08 (మేజర్ న్యూస్ సూర్య):నాటుసారా బట్టిలపై మెరుపు దాడులు నిర్వహించినట్లు దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పొట్టిగుట్ట తండాలో నాటుసారా బట్టీలు కాస్తున్నారని నమ్మదగిన సమాచారం వేరకు దాడిచేసి నాటుసారా బట్టిని ధ్వంసం చేసి 3 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించారు. ఎక్సైజ్ పోలీసులు నాటుసారా కాస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అదే విధంగా నాటుసారా కాసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని వారిపై పీడి యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని గ్రామంలో గుడుంబా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.



# మున్సిపాలిటీ చుట్టూ చెప్పులు అరిగెలా తిరుగుతున్నా బిల్లులు రావడంలే



మహబూబాబాద్,నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు గత సంవత్సరం ఆరు నెలల నుండి బిల్లుల చెల్లింపు జరగకపోవడంతో మహబూబాబాద్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ కి కాంట్రాక్టర్లకు బకాయి పడిన బిల్లులు వెంటనే చెల్లించాలనివినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోయినపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ గత సంవత్సరం ఆరు నెలల నుండి మున్సిపాలిటీలో పని చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని వెంటనే సదరు బిల్లులను చెల్లించాలని మహబూబాబాద్ మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి మరియు 14 ఫైనాన్స్ 15 ఫైనాన్స్ ఎస్డిఎఫ్ టిఎఫ్ఐడిసి జనరల్ ఫండ్ గ్రాండ్స్ ద్వారా పనిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాక ఆఫీస్ చుట్టూ చెప్పులు అరిగెల తిరుగుతున్నారని కాంట్రాక్టర్లు పీకల్లోతు అప్పుల్లో పూర్కుపోయి వడ్డీలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్లకు బకాయి పడ్డ బిల్లులు 15 రోజులలో చెల్లించాలని లేనట్లయితే మహబూబాబాద్ మున్సిపాలిటీలో నిరవధికంగా కాంట్రాక్టర్లు పనులు నిలుపుదల చేస్తారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు రావుల సతీష్ రెడ్డి, మారినేని రఘు, పల్లపు ఉపేందర్, రామకృష్ణారెడ్డి, ఉపేందర్, గోగుల రాజు, రాజేష్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి హనుమాన్ స్వచ్ఛంద సంస్థ చేయూత



నెల్లికుదురునవంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన తూళ్ళ సాయిలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులు తూళ్ళఎల్లమ్మకు శుక్రవారం హనుమాన్ స్వచ్ఛంద సేవా సంస్థఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యవసరసరుకులను అందించారు.అనంతరం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూసేవా కార్యక్రమాలు ఇలానే కొనసాగుతూ ఉంటాయని,ఎవరైనా దాతలు ఉంటేహనుమాన్ స్వచ్ఛంద సేవా సమితికి సమాచారం అందివ్వాలని కోరారు.

# ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలకు ఫ్లోర్ మ్యాట్ బహుకరణ



ఇనుగుర్తి, నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఉన్న స్థానిక ప్రభుత్వ పాఠశాలకు అదే పాఠశాలలో విద్యను అభ్యసించిన 2004-2005 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో ఉన్నటువంటి స్టేజిపై పరచడానికి 18 వేల రూపాయల విలువ గల ఫ్లోర్ మ్యాట్ ను శుక్రవారం ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఈడి కొమ్ము రాజేందర్,అమ్మ యాకయ్య,యాదగిరి,సమ్మిరెడ్డి,నారాయణ,ప్రణయ్ మరియు పూర్వ విద్యార్థులు వడ్డేపల్లి సదానందం,మట్టపల్లి అశోక్,సుంకరి శివ,గాడుదుల లింగయ్య,సుంకనపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో సజావుగా సాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



ఇనుగుర్తి, నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం ఇనుగుర్తి మండల ఇన్చార్జ్ తాహశీల్దార్ ఆకుల రవి మండల కేంద్రంలోని పలు ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు.అనంతరం ఎన్యుమరేటర్ల పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి పంచాయితీ కార్యదర్శి లక్ష్మీకాంత్,మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంటే కనకయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించినమాజీ ఎమ్మెల్యే





ధర్మసాగర్ నవంబర్ 8 (మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంటే కనకయ్య మృతిచెందగా ఆయన పార్థివ దేహాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి అన్ని రకాలుగా ఆదుకుని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు ప్రతాప్, బాలరాజు, లాల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు గ్రామ ప్రజలు సహకరించాలి

**- దేవరుప్పుల గ్రామపంచాయతీ కార్యదర్శి జిలుకర వెంకన్న**



దేవరుప్పుల నవంబర్ 08 (మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాల ప్రాతిపాదికగా 75 ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరించడం జరుగుతుందని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని దేవరుప్పుల గ్రామపంచాయతీ కార్యదర్శి జిలుకర వెంకన్న కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు బుధవారం నుండి మూడు రోజుల పాటు ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తిస్తూ ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించారు. నేటి నుండి వివరాలు నమోదు చేస్తారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఏ అంశాలు తెలియజేయాలో అవగాహన కల్పిస్తారని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని స్పష్టం చేశారు. సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తమ వివరాలు తెలిపితే రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, పింఛన్లు పోతాయని అపోహాలకు తావులేదని, పుకార్లు నమ్మకూడని అన్నారు. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించడం జరుగుతుందని, 10 మంది ఎన్యుమరేటర్ లపై ఒక సూపర్వైజర్ పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలు తెలిపి సహకరించాలని కోరారు.

# పేదల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి



**ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు**

దేవరుప్పుల నవంబర్ 08 (మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు, ప్రతి పేదవాడికి 6 గ్యారంటీలు అందేలా కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశారన్నారు. కానీ కొందరు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సీఎంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలు రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజల గుండెల్లో ఆయన స్థిరస్థాయిగా నిలిచిపోవాలని దేవుని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ సీనియర్ నాయకులు ఉప్పల సురేష్ బాబు ఓడపల్లి రవీందర్ బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ వంగ దశరథ పారుపల్లి శ్రీను ఆకుల సోమనసయ్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ యండి రసూల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఓడపల్లి పుల్లయ్య నాయకులు ఉప్పుల ఐలయ్య జక్కుల గంగరాజు పులిగిల్ల ఎల్లయ్య పులిగిల్ల వెంకన్న దౌపాటి రవి పల్లపు రవి పులిపంపుల భాస్కర్ లొడంగి వెంకన్న లొడంగి అశోక్ రాజేందర్ నాయక్ నరేందర్ నాయక్ తోటకూరి వెంకన్న విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ నిఖిల్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు మాసంపల్లి సాత్విక్ పటేల్ గనుపాక ప్రదీప్ అశోక్ పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో షీ టీం, భరోసా, సైబర్ క్రైమ్ లపై అవగాహన సదస్సు









మహబూబాబాద్,నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు.ఈ అవగాహన కార్యక్రమం నందు మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, డి సి ఆర్ బి సి ఐ సత్యనారాయణ, షీ టీం ఎస్ ఐ సునంద, భరోసా ఎస్సై రమాదేవి, షీ టీం స్టాఫ్ డి సి ఆర్ బి భరోసా స్టాఫ్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నందు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.

విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు.సమస్య ఏదైనా ఎదురైనప్పుడు తక్షణ సాయం కోసం ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవర్ నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు.

కాలేజీ నందు ఎలాంటి ర్యాగింగ్ చర్యలకు పాల్గొనకుండా విద్యార్థులందరూ తమ చదువుపై దృష్టి సారించాలని కోరారు. షీ టీం మొబైల్ నెంబర్స్ మరియు వాట్సాప్ నెంబర్స్ 871 2656935, 7901142009 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి కాలేజీ యాజమాన్యంతో మరియు షీ టీం తో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని వారు పేర్కొన్నారు.విద్యార్థిని విద్యార్థులందరికీ టి సేఫ్ యాప్ గురించి ప్రతి ఒక్కరు దాని ఉపయోగించుకొని ప్రయాణాలలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకన్న మరియు వారి యొక్క అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





## రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలి

## -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్

దంతాలపల్లి,నవంబర్ 08 (సూర్య మేజర్ న్యూస్):దంతాలపల్లి మండలంలోని రామానుజపురం,పెద్దముప్పారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ శుక్రవారం ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని,సన్నరకం, దొడ్డు రకం, కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని, రైతు యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చుర్, వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు, ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు,ధాన్యం కొనుగోల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు,రైస్ మిల్లర్లు సహకరించాలని అన్నారు.

# కార్మికులకు పెరిగిన జీతాలు అమలు చేయాలి



## ముక్కెర రామస్వామి సిఐటియు జిల్లా కార్యదర్శి

వరంగల్ ప్రతినిధి నవంబర్8, మేజర్ న్యూస్(సూర్య)ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పాత బీట్ బజార్లులో కిరాణము అండ్ అనాజ్ దుకాణములలో పనిచేస్తున్న గుమాస్తా కార్మికులకు గతంలో పెరిగిన జీతాలు అమలు కావడం లేదని సర్వే నిర్వహించి వారి సమస్యలను పరిష్కారించాలని షాపు యజమానులను కోరడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ గత సంవత్సరంలో కిరాణం అనాల్ సెక్షన్ లో పనిచేస్తున్న గుమాస్తా కార్మికులకు పెరిగిన జీతాలు అమలు చేయడం లేదన్నారు.2000/- రూపాయలు పెరిగితే అవి ఇవ్వకుండా యజమాన్యం వారు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.ఒక వేల పెరిగిన జీతము ఇవ్వమని అడుగుతే నీ ఇష్టం ఉంటే ఉండు లేకుంటే వెళ్లిపొమ్మని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.మహిళా కార్మికుల కు పట్ల మరి అద్వన పరిస్థితులు సంవత్సరాల తరబడి చేస్తున్న అతి తక్కువ వేతనాలతో రోజుకు 12 గంటలు పనిచేస్తున్న పని భద్రత ఈఎస్ఐపిఎఫ్ గుర్తింపు కార్డు లాంటివి లేక చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలు గుమాస్తా కార్మికులు గడుపుతున్నారని అన్నారు.ఒక పక్కన నిత్యవసరాల సరుకుల ధరలు పెరిగిన దానికి అనుగుణంగా జీతాలు అమలు కావడం లేదని రామస్వామి అన్నారు.ఇప్పటికైనా పెరిగిన వేతనాన్ని తక్షణమే అమలు పరచాలని ఈఎస్ఐపిఎఫ్ బోనస్ సర్వీసు సౌకర్యములు కల్పించాలని కనీస వేతనం ఇవ్వాలని కిరాణం అండ్ అనాజ్ సెక్షన్ యాజమాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జీతాలు పెరిగేంతవరకు ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమారు,అశోక్, అనిల్,వెంకటేశ్వర్లు,రాధిక,రమ్య రాజు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైన పోగుళ్లపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని ఈరబోయిన హర్షిణి

## అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు





**కొత్తగూడ నవంబర్ 08(మేజర్ న్యూస్ (సూర్య)**ఈ నెల 5 న జె.ఎన్.ఎస్ కేంద్రంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో మండలం లోని పోగుళ్లపల్లి జెడ్ పి.హెచ్.ఎస్ పాఠశాల లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఈరబోయిన హర్షిణి రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైనది .ఈ సందర్భంగా ఈ. హర్షిణి నీ మరియు పిడి వి. మాధవి ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వజ్జ.నాగలక్ష్మి,ప్రధానోపాధ్యాయులు సిహెచ్. విష్ణువర్ధన్ రావు ఉపాధ్యాయులు ఎన్ .భాస్కర్ సుమన్ ,డి సుధాకర్, ఎం రాజ్ కుమార్ ,ఎండి .పాషామియా, వీ నర్సయ్య ,ఎం రాంబాబు ,ఏ వసంత, ఓ సాంబయ్య, జుమ్మేలాల్,ఎంసురయ్య ,సిహెచ్ దేవి ,బి శ్రీలత, మీ మదన్మోహన్ ,కే .పవన్ కళ్యాణ్ తదితరులు అభినందించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ హర్షిణి రాష్ట్రస్థాయికి పాఠశాల తరఫున సెలెక్ట్ కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ప్రయత్నం చేయాలని దానికిగాను పాఠశాల పక్షాన పూర్తిస్థాయి లో సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

## ఏకలవ్య కార్పొరేషన్ పాలకమండలి ఏర్పాటు చేయాలి

## ఏఐవై హెచ్‌పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు



తొర్రూరు నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య )రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకలవ్య కార్పొరేషన్ కు పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏఐవైహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయిలు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం ద్వారా ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కార్పొరేషన్ కు రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు.కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించకపోవడంతో ఎరుకల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఎరుకల హక్కుల కోసం నిఖార్సుగా పోరాడుతున్న ఏఐవై హెచ్ పి ఎస్ నాయకత్వానికి కార్పొరేషన్ చైర్మన్ , ఇతర పదవుల్లో నియమించి గౌరవించాలన్నారు. దళారి సంఘాలకు కార్పొరేషన్ బాధ్యతలు అప్పగిస్తే సామాజిక వర్గం అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. వై హెచ్ పి ఎస్ గత రెండు దశాబ్దన్నర కాలంగా ఎరుకల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి చెందలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల అభ్యున్నతికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నడిగడ్డ శ్రీనివాస్ , నడిగడ్డ సంపత్ , నడిగడ్డ సదానందం, నడిగడ్డ సోమయ్య, నడిగడ్డ సందీప్, కూతాటి వేణు, అంగిడి ఎల్లయ్య, నడిగడ్డ అంజి, నడిగడ్డ వీరసోములు , ఉప్పలయ్య, వీరేష్, బాబు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి సభ్యత్వ నమోదులో మానుకోట జిల్లా ముందంజ

## రాష్ట్ర ప్రధనకార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి



మహబూబాబాద్,నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధనకార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో మానుకోట జిల్లా కార్యకర్తలు చేస్తున్న కృషి వలన రాష్ట్రం లో మానుకోట జిల్లా మూడవ స్థానంలో ఉంది అని అన్నారు, సంస్థాగతంగా బిజెపి పార్టీని జిల్లా లో బలోపేతం చేయడానికి ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను, మరియు ప్రభుత్వము ఇచ్చిన హామీలను నెరవేర్చాలని త్వరలోనే ఉద్యమాలు చేసి ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజలకు లబ్ది చేకూర్చేలా చేస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రభారి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దార్మరపు వెంకన్న, సభ్యత్వ కో కన్వీనర్ ధారా ఇందు భారతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శశివర్ధన్ రెడ్డీ, పెంటయ్య, మండల అధ్యక్షులు నరసింహా రెడ్డి, ఆకుల శ్రీనివాస్, భరత్,గణేష్, లక్ష్మణ్, నాగరాజు,దేవా, లింగం, భవాని ప్రసాద్, మరాగని రాజు, మల్లేష్, జిల్లా నాయకులు మాచర్ల నవీన్, వెంకన్న,సత్యనారాయణ,భాస్కర్, సుధాకర్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ హాల్ లో భారత్ కో జానో క్విజ్ కాంపిటీషన్



మహబూబాబాద్,నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని భారత్ వికాస్ పరిషత్ మానుకోట వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ హాల్ లో భారత్ కో జానో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ప్రారంభోత్సవ అతిథిగా డాక్టర్ అనిత పెరుమాళ్ళ ప్యాలియేటివ్ కేర్ ఫిజిషియన్ విచ్చేసి వారి అమూల్యమైన సందేశాన్ని పిల్లలకు తెలియజేశారు.తదుపరి భారత వికాస్ పరిషత్ మానుకోట శాఖ అధ్యక్షులు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను చాటలన్నారు...భారత్ వికాస్ పరిషత్ సౌత్ ఇండియా రీజినల్ సెక్రెటరీ వివి నాగేందర్ భారత్ కో జానో పుస్తకము చదవడం వల్ల ఎన్నో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ఉపయోగపడుతుందని, ఇటీవల ఆల్ ఇండియా యూపీఎస్సీ మూడవ ర్యాంక్ సాధించిన అనన్య తన చిన్నతనంలో భారత్ వికాస్ పరిషత్ భారత్ కో జానో పుస్తకం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నానని తెలియజేశారు.ఈ క్విజ్ కాంపిటీషన్ కి క్విజ్ మాస్టర్ గా ఈదుల పూసపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య వ్యవహరించారు. తదుపరి జరిగిన పోటీలలో సీనియర్హా మరియు జూనియర్స్ విభాగంలో మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు మొదటి బహుమతిని సాధించారు రెండో బహుమతి సీనియర్ మరియు జూనియర్ విభాగంలో గీతాంజలి పాఠశాల విద్యార్థులు సాధించారు .హాబహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి విశ్రాంత సైనికులు తండ సత్యనారాయణ ఎయిర్ ఫోర్స్ విభాగం వారు విచ్చేసి బహుమతులు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి జయప్రకాశ్, కన్వీనర్ భూపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు ముదిగొండ విశ్వనాథం, నరేందర్ రెడ్డి, పున్న మల్నాని, వేణుగోపాల్ లోయ, వివేక్ ,లక్ష్మణ్ , విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు సుమారు 70 మంది వరకు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న కొత్త గూడ బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్



కొత్తగూడ నవంబర్ 08(మేజర్ న్యూస్ (సూర్య)కొత్త గూడ మండలంలోని మొండ్రాయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి నరేష్ తల్లి గారైన బంగారి రామక్క పెద్ద కర్మ కార్యక్రమనికి ములుగు జిల్లా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్. అధికార ప్రతినిది నెహ్రూ నాయక్. మాజీ ఎంపీపీ దారం స్వామి మాజీ ఎంపీటీసీ బంగారి నారాయణ ననుబోతులు స్వప్న లింగన్న గ్రామ పార్టీ అధ్యక్షులు పిడబోయిన వీరాస్వామి.బానోత్ పరమేష్ జాటోత్ సురేష్ నక్క సాంబయ్య కుల పెద్దలు యువకులు తదితరులు పాలుగోన్నారు

# ప్రభుత్వపరంగా ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా







## వరంగల్ఎంపీ డాక్టర్ కడియం కావ్య భక్తుడిగా లక్ష రూపాయలు విరాళం తో పాటు కోటి రూపాయల సేకరణలో భాగస్వామిని అవుతా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

ధర్మసాగర్ నవంబర్ 8 (మేజర్ న్యూస్) తాను ఒక భక్తుడిగా లక్ష రూపాయలు విరాళం ఇవ్వడంతో పాటు కోటి రూపాయలు సేకరణలో భాగస్వామిని అవుతానని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం రాయి గూడెం గ్రామంలోని శ్రీ సరస్వతీ మాత, శ్రీ సోమలింగేశ్వర ఆలయాలను శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కడియం కావ్యలు సందర్శించిన సందర్భంగా ఇరువురు మాట్లాడారు. ప్రధాన రహదారిలో దేవాలయానికి సంబంధించిన ఆర్చికి భూమి పూజ చేసిన అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మరో బాసరగా శ్రీ సరస్వతీ మాత ఆలయం అభివృద్ధికై దాతలు ముందుకు వస్తే ప్రభుత్వపరంగా తాము చేసే అంత చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి రాయగూడెం దేవాలయానికి భక్తులు వస్తున్నారని విషయాన్ని తెలుసుకున్న కడియం శ్రీహరి రోడ్డు, ప్రహరీ, విద్యుత్ సౌకర్యాలను అందించడానికై ప్రభుత్వపరంగా నిధులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. తాను ఒక భక్తుడిగా లక్ష రూపాయల విరాళాన్ని తక్షణమే కడియం శ్రీహరి నిత్యాన్నదానానికై కోటి రూపాయలు జమ చేసినట్లయితే ఆ డబ్బును అమ్మవారిపై ఫిక్స్ డిపాజిట్ చేస్తే అన్నదాన కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం ఉండదు అని ఈశ్వరయ్య తెలియజేయగా దానికి కడియం శ్రీహరి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కోటి రూపాయల విరాళంలో 100 మంది భక్తులను సంప్రదిస్తే తల ఒక లక్షతో కోటి రూపాయలు పోగు చేయడం పెద్ద సమస్య కాదని కడియం శ్రీహరి అన్నారు. అందుకోసమే నియోజకవర్గంలోని అన్ని రైసుమిల్లల వారితో తాను ప్రత్యేకంగా మాట్లాడుతానని సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయానికి చెందిన అర్చకులు పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో ఎంపీ కావ్యకు, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సరస్వతి మాత, సోమలింగేశ్వర ఆలయాల నిర్మాణ కర్త సోమలింగేశ్వర ఆచార్యులు మాట్లాడుతూ శ్రీ సరస్వతి మాత ఆలయ నిర్మాణకై రెండు కోట్లకు పైగా తన సొంత డబ్బుతో నిర్మించానని తెలిపారు. దేవాలయ నిర్మాణం తో పాటుగా ప్రహరీ గోడ ,విద్యుత్ లైన్స్ సౌకర్యం, స్నానాల గదులు, వాగుపై చెక్ డాం నిర్మించాల్సిందిగా కోరారు. శ్రీ సరస్వతి మాత ఆలయంలో ప్రతిరోజు అక్షరాభ్యాస కార్యక్రమాలు, అన్నప్రాసన, ఉపనయనాలు, నామకరణాలు, గణపతి హోమం, నవగ్రహాల హోమం, అభిషేకాలు, కుంకుమార్చన జరుగుతాయని అలాగే శివాలయంలో శాంతి పూజలు, అభిషేక ,అర్చనలు నిత్యం జరుగుతుంటాయని ఆయన తెలిపారు. భక్తులు సహకరిస్తే విశ్వకర్మ దేవాలయం, నవగ్రహాల దేవాలయం, సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం ,హనుమాన్ దేవాలయం ,యోగశాల, కళ్యాణమండపం, వేద పాఠశాలలు నిర్మించాల్సి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్మాణాలపై దాతలు అంతా సహకరించాలని ఆయన కోరారు. చిల్పూర్ నుండి ఒక కిలోమీటర్ పాటు 30 ఫీట్ల రోడ్డు నిర్మించాలని కోరారు. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. రాయి గూడెం సబ్స్టేషన్ నుండి తీగల తండా వరకు వీధిలైట్లు ఏర్పాటు చేసి వాగుపై చెక్ డాం నిర్మాణం చేసి సాన గదులు ఏర్పరచడానికి ప్రభుత్వపరంగా తమ కృషి చేస్తామని కడియం శ్రీహరి తెలిపారు. ఎంపీ ఫండ్ ద్వారా ప్రభుత్వం నుండి ఐమాస్ లైట్లను తక్షణమే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని ఎంపీ కడియం కావ్య హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా ఆలయానికి ఇలాంటి నిధులు సమకూర్చాలో ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ఆలయ సంపూర్ణ అభివృద్ధికై తమ వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి నిత్యాన్నదాత ఈశ్వరయ్య, గోకే కర్ణాకర్, భీమనాథంరాజు, రామలింగం సోమాచార్యులు, చిలుపూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మసాగర్ మాజీ జెడ్పిటిసి పిట్టల సరిత సత్యనారాయణ, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్, ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ,మాజీ సర్పంచ్ లు ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్, మాజీ ఎంపీపీ బాలరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# నడి కూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





## అంగన్వాడి విద్యార్థులకు పండ్ల పంపిణీ

పరకాల రూరల్ నవంబర్ 8 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నడి కూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం అంగన్వాడి కేంద్రంలో పండ్లు పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. మాట తప్పని మడమ తిప్పని నాయకుడు ప్రజా నాయకుడు . సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మలహల్ రావు తాళ్ల నవీన్ నడికూడ గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో నడికూడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, నడి కూడా గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి యు గేందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తారాబాయి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రావుల సురేష్, జీల కుమార్, సదానందం, నీరాటి రజిత, మరియు జంగిలి శ్రీకాంత్, నీరాటి రాములు, కొడాలి రమేష్,రాజయ్య, ఎల్లయ్య, పోచంపల్లి రవి, పోచనాపల్లి చంద్రు, గోనెలా రమేష్ రైతులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


## బెదిరింపులతోఆత్మహత్యను ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు-ఎస్సై రమేష్ బాబు



నెల్లికుదురు నవంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో బెదిరింపులతో ఆత్మహత్యను ప్రోత్సహించిన వారిపైకేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సైరమేష్ బాబు అన్నారు.వివరాల్లోకి వెళితే శుక్రవారం మండలంలోనిమునిగలవీడు గ్రామానికి చెందినశ్రీశైలం(42)అదే గ్రామానికి చెందిన బాలరాజు భార్యతోఅక్రమ సంబంధం పెట్టుకున్నాడని గురువారం బాలరాజు కుటుంబసభ్యులతో కలిసి శ్రీశైలం ఇంటిపైగొడవ చేసినువ్వు చచ్చిపో లేదంటే మేమే చంపుతామని బెదిరించారని,ఆ అవమానంతోనే పొలం దగ్గరకు వెళ్లివేప చెట్టుఉరి వేసుకొని చనిపోయాడని శ్రీశైలం భార్యసునీత ఫిర్యాదు చేసినట్లుఎస్ఐ తెలిపారు. సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకుబాలరాజు పై వారి కుటుంబ సభ్యులపైకేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలి

### జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి మట్ట సరిత




తొర్రూర్ నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య )విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ.... బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.బాలికలకు ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే అత్యవసర సాయం కోసం 1098 కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చన్నారు. అన్యాయాలు అక్రమాలు అరాచకాల నుంచి తమను తాము కాపాడుకునేందుకు రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణలు కల్పించిందన్నారు.ఫోక్సో యాక్ట్, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, విద్యాహక్కు చట్టం తదితర అంశాలపై జడ్జి అవగాహన కల్పించారు. విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని దాని సహకారానికి అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యలో రాణిస్తున్న పలువురు బాలికలకు జడ్జి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ




కొత్తగూడ నవంబర్ 08 (మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజున కొత్తగూడ మండలంలోని పొగుళ్ళ పల్లి గ్రామానికి, ఒక లక్ష పదిహేడు వేల చేప పిల్లలను అందించారు. వీటిలో రవ్వ బొచ్చే బంగారు తీగ మూడు రకాల చేపల పిల్లలు ఉన్నాయి చేప పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం అందించినందుకు మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పథకాన్ని ఉద్దేశించి చొప్పరి కుమార్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేసముద్రం, నవంబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే కేకును కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ నిరుపేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కదిర సురేందర్,బండారు దయాకర్,బండారు వెంకన్న,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళి, భూక్య మల్సూర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, ముదిగిరి సాంబయ్య, పోకల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, వోలం రమేష్,మహమ్మద్ అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, రమణారెడ్డి, కాకి విజయ, మండల నాయకులు,జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు,




కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డు సభ్యులు,యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



## 85 క్వింటన్ల బియ్యం రెండు వాహనాలు సీజ్ ముగ్గురిపై కేసు నమోదు

పరకాల రూరల్ నవంబర్ 8 మేజర్ న్యూస్:నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు పోలీస్ పెట్రోలింగ్ చేస్తుండగా నార్లపురం వైపు నుండి టాటా ఏసీ వాహనం వస్తుండగా దాన్ని ఆపి డ్రైవర్ ను బండిలో ఏమి ఉన్నాయని అడగగా తడబడుతూ ఉంటే బడిలో ఉన్న వాటిని పరిశీలించగా దొడ్డు బియ్యం ఉండడం జరిగింది ఇద్దరి పంచుల సమక్షంలో వాటిని పరిశీలించి 40 బస్తాల బియ్యం 20 క్వింటానులు 52 వేల విలువచేసే బియ్యం మరియు వాహనాన్ని సీజ్ చేసి పర్వనేని కుమారస్వామి మరియు డ్రైవర్ తూర్పాటి శ్రీధర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఇదే సమయంలో చర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల యందు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అలా అటు నుండి వస్తున్న వాహనాన్ని పరిశీలించగా వాహనంలో దొడ్డు బియ్యం కలవు అట్టి వాహనాన్ని పంచుల సమక్షంలో పట్టుకొని విచారించగా చర్లపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి ఐలయ్య బోళ్ల వ్యాపారం గ్రామాలలో దొడ్డు బియ్యం కొనుగోలు చేసి మహారాష్ట్రకు అధిక రేట్లకు అమ్ముకోవడం నిల్వచేయడం జరుగుతుందని తెలిపారు.ఐలయ్యను విచారించగా మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ భర్త ఆనంద్ వద్ద 40 గన్ని సంచులు 20 కింటన్ల బియ్యం కొనుగోలు చేశానని వాటి విలువ 52 వేల విలువచేసే బియ్యమని అదే కాకుండా నార్లపురం కుమ్మరివాడలో ఇంటి నెంబర్1-79/2 గల ఇంట్లో 90 బస్తాలు 45 క్వింటాళ్ల బియ్యం విలువ చేసి నిలువ చేసి ఉంచడం జరిగింది.వాటి విలువ 1,17,000 రూపాయలు అట్టి బియ్యాన్ని సీజ్ చేసి ఐలయ్య పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈరోజు రెండు చోట్ల రెండు టాటా ఏసీ వాహనాలను 85 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లక్షల ఇరవై ఒక్క వేల విలువచేసే బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని సీఐ క్రాంతి కుమార్ ఎస్సై శివకృష్ణ తెలియజేశారు.



# సికేఎం కళాశాలలో ఎన్ సిసి ఆధ్వర్యంలో శ్రమదానం



వరంగల్ ప్రతినిధి నవంబర్8 మేజర్ న్యూస్(సూర్య)పదవ బెటాలియన్ వరంగల్ యూనిట్ లోని సికేఎం గవర్నమెంట్ కళాశాల ఎన్ సిసి విద్యార్థులు కళాశాల పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శ్రమదానంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శశిధర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్ సిసి విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని కళాశాలలో ఏ విధమైనటువంటి కార్యక్రమాలలో ఎన్ సిసి విద్యార్థులు ముందంజలో ఉండి మేము సైతం అని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం మా కళాశాలకు గర్వకారణం అన్నారు.పరిశుభ్రత అంటే శరీరం,మనస్సు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.పరిశుభ్రత మంచి ఆరోగ్యానికి,విశ్వాసం,మొత్తం వృద్ధికి దారితీస్తుందని, పరిశుభ్రత వలన అంటువ్యాధుల వ్యాప్తిని నివారించుకోవచ్చని తెలిపారు. మనం మన యొక్క



పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం వలన మనసుకు,శరీరానికి ఆరోగ్యకరమైన ప్రభావం ఉంటుందని అన్నారు.

పరిసరాలను పరిశుభ్రం చేయడానికి తనంతట తానుగా పరిశుభ్రత పాటించాలని పర్యావరణాన్ని శుభ్రపరచడం వలన మన మనసు,శరీరంపై ఆరోగ్య ప్రభావాలను చూపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, వెంకన్న, అభిలాష్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అలాగేసీనియర్క్యాడెట్లుసూర్య,నిహిత్,కార్తీక్,భాను,కిరణ్,సాయిలు పాల్గొన్నారు.

# కంటాత్మకూర్ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ**

**బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత**

**పాల్గొన్న పరకాల మాజీ వైస్ ఎంపీపీ కొంగంటి తిరుపతి**





పరకాల రూరల్ నవంబర్ 8 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం,రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిత్యం నిర్విరామంగా శ్రమిస్తున్న ప్రజా నాయకుడు అందరి ఆపద్బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామం లో పరకాల మాజీ వైస్ ఎంపీపీ కోగంటి తిరుపతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పండ్లు పంపిణి చేయడం జరిగింది. అనంతరం తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు నడిచే ప్రతి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవేనని మళ్లీ రేవంతన్న నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ప్రతి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని వారు అన్నారు. రైతులను రాజులను చేయడం కోసమే ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తూ అన్నదాతలకు అండగా నిలిచి పండించిన వరి ధాన్యానికి భువనసిస్తూ వారికి అండదండగా నిలిచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అనంతరంగ్రామం లో ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన ఆకుల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ వైస్ ఎంపీపీ కోగంటి తిరుపతి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25 బియ్యం పంపిణి చేసి బాసటగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు బైరపాక భద్రయ్య,మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కంటాత్మకూర్ రాజు,కోశాధికారి బొమ్మకంటి విజేందర్,సీనియర్ నాయకులు సామాజి రాజమల్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నరేష్,కుమ్మరి అన్వేష్,సీనియర్ నాయకులు బుస్స రమేష్,మంతపురి సదానందం,తీగల సమ్మయ్య,గుడికందుల మొగిలి,పల్లెబోయిన రవి,బైరపాక మొగిలి,మేకల పోశయ్య,మేకల శంకర్,తదితరులు పాల్గొన్నారు..

# కొత్తగూడ మండల కేంద్రములో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు







కొత్తగూడ నవంబర్ 08 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యాబై ఐదవ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం రేవంత్ రెడ్డి కంకణ బద్ధులై రాష్ట్రంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించడం లక్ష్యంగా వారు పోరాడిన తీరు దొరల గడిలను బద్దలు కొట్టిన తీరు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎదిరించిన తీరు వారి అవినీతి అక్రమాలను వెలికి తీసి వాస్తవాలను ప్రజలకు తెలియడంలో వారికి వారే సాటి అందుకే రాష్ట్రంలో రైతులు నిరుద్యోగులు మహిళలు బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలు రేవంత్ రెడ్డి పాదయాత్రకు బ్రహ్మరథం పట్టి పెద్ద ఎత్తున నిరంజనాలు అందించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన శ్రీకారం చుట్టారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉద్యోగ అవకాశాలు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసే తీరు ప్రజల హృదయంలో చరిత్రను నిలిచిపోతారు రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేకంగా ఒక ప్రణాళికను ఏర్పాటు చేసి వారికి ఇందిరమ్మ రాజ్యాన్ని అందిస్తున్నామన్నారు మహిళలకు ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణం సబ్సిడి వంట గ్యాస్ ఉచిత విద్యుత్తు మహిళలకు పెద్ద మొత్తంలో బ్యాంకులలో వడ్డీ లేని రుణాలు అతి త్వరలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు వరి ధాన్యముకు 500 బోనస్ ప్రభుత్వ మద్దతు ధర తదితర అంశాలు మేనిఫెస్టో ప్రకారం విడతలు వారీగా ప్రతి ఒక్కటి అమలు చేసే తీరు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు అందుకే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో మనకు సుపరిపాలన అందించి రానున్న రోజుల్లో అధికారికంగా ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని మనసా వాచా భగవంతుని కోరుతున్నాము అని అన్నారు. అనంతరం ప్రైమరీ స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులకు పెన్సిల్స్, పెన్నులు, నోట్ బుక్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ, భూనోత్ విజయ రూప్సింగ్, లావణ్య వెంకన్న, గుమ్మడి సమ్మయ్య, మల్లెల రణధీర్, హలవత్ సురేష్, ఇర్ప రాజేశ్వర్ రాజం సారంగం బోయినేని ప్రశాంత్ రెడ్డ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బోల్లు రమేష్, గోద ఏరియా వెలుదండి వేణు అజ్మీత్ పాషా కట్రోజు బిక్షపతిచారి, జిల్లా యూత్ కార్యదర్శి నోముల ప్రశాంత్ యాదవ్, ఎండి సయ్యద్ చొప్పరి కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పారా త్రోబాల్ పోటీలకు వెళ్లనున్న కృష్ణవేణి



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన మాచర్ల ఎల్లయ్య హైమాయావతి దంపతుల కుమార్తె మాచర్ల కృష్ణవేణి కాంబోడియా దేశంలో డిసెంబర్ 2 నుంచి 5 వరకు జరిగే అంతర్జాతీయ సిట్టింగ్ పారా త్రోబాల్ పోటీలకు వెళ్లనున్నది.ఆపోటీలకు వెళ్లేందుకు మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందించిన 35 వేలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలిదె వెంకన్న 20 వేలు మొత్తం 55 వేల నగదును కృష్ణవేణికిబెలిదె వెంకన్న శుక్రవారం అందజేశారు.కాంబోడియా దేశం వెళ్ళడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో గతనెల కృష్ణవేణి ఎమ్మెల్యేను కలిసి తన సమస్యను చెప్పుకుంది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాంబోడియాకు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు గత నెల దాతల సహకారంతో 40 వేలు అందించగా మిగిలిన 55 వేలు ఈ రోజు అందజేశారు. తన సమస్యను చెప్పగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి అలాగే దాతలకు కృష్ణవేణి కృతజ్ఞతలుతెలిపారు.ఆమె ఈ నెల చివరి రోజున చెన్నై వెళ్లి డిసెంబర్ 1 న చెన్నై నుంచి ఫ్లైట్లో కాంబోడియాకు వెళ్లనున్నట్లు కృష్ణవేణి బంధువులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,జిల్లా నాయకులు సింగపురం వెంకటయ్య,ఆకుల కృష్ణంరాజు, గాదె నాగరాజు,రాపర్తి సుధాకర్ తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

కాశిబుగ్గ ,నవంబర్ 8, సూర్య న్యూస్ వర్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ బాలాజీ నగర్ లో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. చిలువేరు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు రుణమాఫీ. 500 గ్యాస్ సిలిండర్. ఉచిత విద్యుత్తు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించే విధంగా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు



## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీఎమ్మెల్యే రేవూరి





పరకాల రూరల్ నవంబర్ 8 మేజర్ న్యూస్:పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ప్రతి పేద బిడ్డకు కల్యాణ లక్ష్మి రూపంలో ప్రభుత్వం చేయూతను అందిస్తున్నదని అదే కాకుండా అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా డబ్బులు చెల్లించి ఆదుకుంటున్నదని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడి కూడ మండలానికి చెందిన 38 సీఎం రిలీఫ్ ఫండ్ తొమ్మిది లక్షల విలువచేసే చెక్కులు మరియు 26 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పరకాల మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల 15 వేల విలువ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మరియు 11 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి నారాయణ తహసిల్దార్ నాగరాజు పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి నడికుడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మలహాలు రావు మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా నేత జన్మదిన వేడుకలు

**- ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాలు**

**- సీఎం రేవంత్ రెడ్డితో ప్రగతి పథంలో తెలంగాణ**

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్**




మరిపెడ,నవంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రగతి పథంలో దూసుకెళ్తుందని,రానున్న రోజుల్లో ప్రజలకు అవసరమయ్యే సంక్షేమాలు అందిస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం అహర్నిషలు పాటుపడే సీఎం రేవంత్ రెడ్డి నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రానున్న నాలుగేళ్లలో కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాల అందిస్తామని,రైతులకు ఏ లోటు రాకుండా అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తున్న ప్రజా నేత రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణాను దేశానికే ఆదర్శంగా నిలిపేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు,జిల్లా నాయకులు షేక్ అఫ్జల్, మండల నాయకులు బోర గంగయ్య,వీసారపు శ్రీపాల్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి, నెహ్రూనాయక్,సయ్యద్ అఫ్సర్,అలువాల ఉపేందర్, తేజావత్ భరత్ నాయక్, వెంకన్న,యువనాయకులు నవీన్,అజయ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- రైతులు ఎలాంటి చార్జీలు చెల్లించవలసిన అవసరం లేదు**

**- అధికారులు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**- సాధ్యమైనంత త్వరగా బిల్లులు చేయాలి**

**- సిసిఐ కొనుగోలు కేంద్రాలలో పత్తినీ విక్రయించాలి**

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్**



మరిపెడ,నవంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన పత్తిని త్వరితగతిన కాంటాలు చేయాలని,అదే మన త్వరగా బిల్లు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్.రామచంద్రనాయక్ అన్నారు.పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు పత్తిని విక్రయించాలని సూచించారు.శుక్రవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం పరిధిలోని పద్మావతి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్దకు సరైన తేమతో తెచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర రూ.7521 పొందాలని అన్నారు.పత్తి కేంద్రాలలో రైతులు నిర్వాహకులకు ఎలాంటి చార్జీలు చెల్లించవలసిన అవసరం లేదని అన్నారు.రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని,రాబోయే రోజుల్లో సన్న మధ్య కారు రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్,నాయకులు కోట వెంకటరెడ్డి,బోర గంగయ్య, వీసారపు శ్రీపాల్ రెడ్డి,మచ్చ వెంకట్ నరసయ్య,నల్లు శ్రీకాంత్ రెడ్డి,అజ్మీర శ్రీనివాస్,నెహ్రూ నాయక్, గోపాల్ రెడ్డి,బుక్యా వెంకన్న,భరత్ నాయక్, వెంకన్న,యువ నాయకులు బుర్ర నవీన్,అజయ్,సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్, తాసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి,మార్కెట్ సెక్రటరీ అమరలింగేశ్వర్,సిసిఐ సారధి సింహాద్రి నాయుడు సిసిఐ ఆపరేటర్ కొండల్ రావు,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి





పరకాల రూరల్ నవంబర్ 8 మేజర్ న్యూస్:ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ పార్వతి సమేత మహాదేవస్వామి పంచకూట ఆలయ పునః ప్రతిష్టాపన కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, శివాలయం చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భయ్య పైడి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రేవూరి రాజేందర్ రెడ్డి ,బీజేవైఎం జిల్లా నాయకులు బత్తుల సుమంత్, సాయి, కుమార స్వామి, మాచర్ల స్వామి, కుక్కల సదానందం, గుండెబోయిన రఘు,మాచర్ల ఓం ప్రకాష్ , తోట సునిల్ పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్





కేసముద్రం,నవంబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. రైతులు తేమ లేకుండా నాణ్యమైన పత్తిని విక్రయానికి తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. దళారులకు పత్తి విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.త్వరలోనే రైతు భరోసా రూ.7500 అందజేస్తామని, ఈ నెలాఖరులోపు రూ.2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని,వచ్చే నెల నుండి రూ.2 లక్షల పైబడి ఉన్నవారికి మాఫీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు, నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు కదిర సురేందర్, బండారు దయాకర్, బండారు వెంకన్న, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, ఓలం రమేష్, చింతకుంట్ల యాదగిరి, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు తో పాటు పలువురు వ్యాపారులు,మార్కెట్ డైరెక్టర్లు, రైతులు కార్మిక, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయ గొల్లాల గుడి ధ్వంసం కేసు దర్యాప్తు




### నిందితులు ఎవరైనా వదిలిపెట్టేది లేదు

### డి ఎస్పీ రవీందర్ ములుగు

వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పాలంపేట గ్రామం లో గల గొల్లాల గుడి పై కప్పు ధ్వంసం చేసిన కేసులో పోలీసుల సమగ్ర దర్యాప్తు కొనసాగుతుంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గుప్తనిధుల కోసం రామప్ప ఉప ఆలయం అయిన గొల్లాల గుడి పైకప్పు ను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన విషయం పై సెప్టెంబర్ 22 న పురావస్తుశాఖా చిన్న బోయిన కుమార స్వామి ఫిర్యాదు మేరకు వెంకటాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తు లో భాగంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యక బృందాలను ఏర్పాటు చేసి నేరంలో పాల్గొన్నటువంటి నిందితులను గుర్తించి నవంబర్ ఆరు న ఇలుగురు నిందితులైన జాగిరి నరేష్, పులి గౌతమ్, నలుబోతుల ఎర్రయ్య, బయ్యారంగ్రామం, కాటారం మండలం, జయశంకర్ జిల్లా, భూపాలపల్లి చెందిన వారుకాగా, రాయబారు ఆగయ్య, గుర్రంపేట గ్రామం, జయశంకర్ జిల్లా, భూపాలపల్లి లను వెంకటాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి ములుగు కోర్ట్ నందు హాజరు పరుచారు. ఇంకా ముగ్గురు నిందితులు ఈ కేసు లో పరారిలో ఉన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారిని కూడా త్వరలో అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరుపరుస్తామంటున్నారు పోలీస్.ఈ కేసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమగ్ర విచారణ కొనసాగుతుంది. ఇలాంటి ఘటనలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాము, కాబట్టి ఈ కేసు పై సమగ్ర విచారణ పూర్తి అయ్యే వరకు ఎవరు ఎటువంటి అపోహలను ప్రచారం చేయవద్దు అని ములుగు డి ఎస్ పి రవీందర్ కోరారు.

## కాలేజి మార్చనందుకు మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 8,మేజర్ న్యూస్(సూర్య):కాలేజి మార్చలేదని మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. సీఐ వేణు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పసునూరి వేణు సుకన్య దంపతుల పెద్ద కుమారుడు సాయి కిరణ్ (17) హన్మకొండలోని స్కై కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మృతుడు తనకాలేజి మార్చమని తండ్రిని అడుగగా కొన్ని రోజులే కాలేజి ఉంది కాదా అందులోనే చదువుకోమని తండ్రిచెప్పడం జరిగిందన్నారు.దీనితో మనస్తాపం చెందిన సాయి కిరణ్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి సీలింగుకు ఉన్నటువంటి ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఎంజీఎం కు పంపించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. విద్యార్థి మృతితో తల్లి దండ్రుల రోదనలు మిన్నంటాయి.